# జనసంద్రమైన జాన్‌పహాడ్ దర్గా



దర్గాను దర్శించిన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న మంత్రి

16లో...

నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం 27, జనవరి 2024 16 పేజీలు



# మువ్వన్నెల జెండా రెపరెపలు

- స్వాతంత్ర్య సమరయోధులకు సన్మానం
- మహిళా సమాఖ్యలకు చెక్కుల పంపిణీ

జిల్లా కేంద్రాల్లో జెండా ఆవిష్కరించిన కలెక్టర్‌లు

పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు

ఉత్తమ అధికారులకు అవార్డులు అందజేత



**ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 75వ గణతంత్ర దినోత్సవ వేళ మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ గల అధికారులకు అవార్డులు అందజేశారు. కలెక్టర్‌లు మాట్లాడుతూ.. గణతంత్ర దినోత్సవ ప్రత్యేకతను వివరించారు. జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై మాట్లాడారు.**



హాజరైన జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి, జడ్పీచైర్మన్ బండా, ఎస్పీ చందన దీప్తి, ఎమ్మెల్సీలు కోటిరెడ్డి, నర్సిరెడ్డి



ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ
75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను నల్లగొండ జిల్లా కేంద్రంతోపాటు జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నల్గొండ జిల్లా కేంద్రంలో పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి జాతీయ పతాకం ఆవిష్కరణ చేసి పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి మాట్లాడుతూ 75వ భారత గణతంత్ర దినోత్సవ సందర్భంగా జరుపుకుంటున్న వేడుకలకు విచ్చేసిన జిల్లా ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, జిల్లా న్యాయమూర్తులకు, స్వాతంత్ర సమరయోధులకు, అధికారులకు, పాత్రికేయులకు, విద్యార్థినీ విద్యార్థులకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు.

ప్రభాతవార్త, సూర్యాపేట
జిల్లా కేంద్రంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన గణతంత్ర వేడుకల్లో కలెక్టర్, అదనపు కలెక్టర్లు, ఎస్పీ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ జాతీయ జెండాను ఎగురవేశారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ రాహుల్ హెగ్డే జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో. జిల్లా అదనపు కలెక్టర్ సిహెచ్. ప్రియాంకలు జాతీయ జెండాలను ఎగురవేశారు. జెండాల ఆవిష్కరణకు ముందు పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ మాట్లాడుతూ జిల్లా అభివృద్దే లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు.

లోపలపేజీలో...





- స్టాల్స్‌ను పరిశీలించిన అధికారులు
- ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు
- పోలీస్ గౌరవ వందనం స్వీకరణ



## బెటాలియన్ సమస్యలను పరిష్కరిస్తా

### రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ : నల్లగొండ పట్టణ సమీపంలోని అన్నెపర్తి గ్రామం 12 బెటాలియన్‌లో జరిగిన గణతంత్ర వేడుకల్లో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పాల్గొన్నారు. బెటాలియన్ పోలీస్ అధికారులు గౌరవవందనం చేసి మంత్రికి స్వాగతం పలికారు. 16వ పేజీలో...

## సాగర్ ఆయకట్టు నీటి విడుదల విషయాన్ని పరిశీలిస్తాం : మంత్రి ఉత్తమ్



నేరేడుచర్లటౌన్ జనవరి 26 ప్రభాతవార్త : నాగార్జునసాగర్ ప్రాజెక్ట్‌నుండి ఒక తడి నీటి విడుదల విషయం పరిశీలిస్తామని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం నేరేడుచర్ల మున్సిపల్ కార్యాలయంలో జాతీయజెండాను ఆవిష్కరించారు. 16వ పేజీలో...

# అభివృద్ధే లక్ష్యంగా అడుగులు







మొదటి పేజీ తరువాయి

ఎందరో త్యాగధనుల పోరాట ఫలితంగా స్వాతంత్ర్యం సిద్ధించిందని పోరాట యోధుల ఆశయాలను నెరవేర్చేందుకు ప్రభుత్వానికి రాజ్యాంగం అవసరమని భావించి రూపొందించడం జరిగిందన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని తయారు చేయడంలో ఎంతగానో కృషి చేశారన్నారు. స్వాతంత్ర్య పోరాటానికి నాయకత్వం వహించిన భారత జాతీయ కాంగ్రెస్ 1930లో పూర్ణ స్వరాజ్ కై ప్రకటన చేసి జనవరి 26వ తేదీకి ఉన్న ప్రాముఖ్యం సదరు తేదీ నుండి భారత రాజ్యాంగాన్ని అమలులోకి తీసుకురావాలని నిర్ణయించడం జరిగిందన్నారు. దేశం సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా అవతరించిందన్నారు. సమానత్వాన్ని, లౌకికత్వాన్ని, న్యాయాన్ని పూర్తి స్థాయిలో హక్కుగా పొందడం జరిగిందన్నారు. ప్రజలందరికీ ప్రాథమిక హక్కులు కల్పించినట్లు పౌరులంతా దేశ సేవకు, అభివృద్ధికి పాటుపడేలా బాధ్యతలు కల్పించారన్నారు. బాధ్యతలను విస్మరించకుండా ప్రతి పౌరుడు దేశాభివృద్ధికి పాటుపడాలన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందించేందుకు జిల్లా యంత్రాంగం పనిచేస్తుందన్నారు. అన్ని వర్గాలకు స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు దక్కాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా ఇప్పటి వరకు జిల్లాలో 21,32,860 మంది ప్రయాణీకులు పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఉచితంగా ప్రయాణ సౌకర్యాన్ని ఉపయోగించుకున్నారన్నారు. పేదలందరికీ ఉచితంగా కార్పోరేట్ వైద్యం అందించేందుకే రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజాపాలనలో జిల్లా వ్యాప్తంగా 3,76,419 దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధిలో ప్రపంచంతో పోటీపడేలా సంక్షేమంలో కొత్త అధ్యాయాన్ని లిఖించేందుకు కృషి చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం యువతకు ఉపాధి, ఉద్యోగాలు కల్పించే విషయమై దృష్టి సారించిందన్నారు. ఆరు గా ్యరెంటీలను సమర్థవంతంగా అర్హులకు అందించే ప్రక్రియ కొనసాగుతుందన్నారు. జిల్లా అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలన్నారు. జిల్లాలోని 216 స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాల పంపిణీకి రూ. 9.16 కోట్లు భానుపురి జిల్లా మహిళా సమాఖ్యలోని 7931 సంఘాలకు రూ. 508.97 కోట్లు, 2750 సంఘాలకు రూ. 90.59 కోట్ల చెక్కులను కలెక్టర్ చేతుల మీదుగా మహిళా సంఘాలకు అందజేశారు. పెరేడ్ గ్రౌండ్స్‌లో వివిధ శాఖలచే ఏర్పాటు చేసిన 14 స్టాల్స్‌ను అధికారులు తిలకించారు. జిల్లాకు చెందిన స్వాతంత్ర్య సమరయోధులు వెంకటరెడ్డి, గుడిపాటి అంజయ్య, టంగుటూరి కోటయ్య, బండ పుల్లారెడ్డిలను కలెక్టర్, ఎస్పీ ఘనంగా సన్మానించారు. వివిధ పాఠశాలల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా విద్యార్థులను అధికారులు అభినందించారు. ప్రభుత్వ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఉద్యోగులకు పోలీస్ సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేశారు. అదే విధంగా ఉత్తమ సేవలు అందించిన 22 మంది పోలీస్ అధికారులు, సిబ్బందికి అతి ఉత్కృష్ట సేవా పథకం, తెలంగాణ రాష్ట్ర పోలీస్ సేవా పథకాలు అందజేసి అభినందించారు. విధులను చిత్తశుద్ధితో అంకితభావంతో నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎ. వెంకటరెడ్డి, ట్రైనీ ఐపిఎస్ అధికారి రాజేష్ మీనా, ఎస్పీ నాగేశ్వరరావు, డిఎఫ్‌వో సతీష్‌కుమార్, ఆర్‌డివో సూర్యనారాయణ, జగదీశ్వర్‌రెడ్డి, డిఎస్పీ నాగభూషణం, జడ్పీ సీఈవో సురేష్‌కుమార్, డిఆర్‌డివో కిరణ్‌కుమార్, సీపీవో వెంకటేశ్వర్లు, డిఎంహెచ్‌వో కోటా చలం, డిఈవో అశోక్, డిడబ్ల్యువో జ్యోతిపద్మ, జిల్లా అధికారులు శ్రీనివాస్, శిరీష, సుదర్శనరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

మొదటి పేజీ తరువాయి



గణతంత్ర దినోత్సవం మనందరికి పండుగ రోజు అని, ప్రపంచంలోనే గొప్ప సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర దేశంగా భారతదేశమును నిలుపుకునేందుకు భారతరత్న డా.బి.ఆర్. అంబేద్కర్ గారి సారథ్యంలో భారత రాజ్యాంగం 1950, జనవరి 26న అమలులోకి తెచ్చుకున్నామన్నారు. భారత దేశ స్వాతంత్ర్యం కోసం పోరాటం సాగించిన అమరవీరులకు, భారత రాజ్యాంగం రూపొందించిన రాజ్యాంగవేత్తలకు ఈ సందర్భంగా కలెక్టర్ జోహార్లు అర్పించారు. అనంతరం జిల్లాలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల ప్రగతిని వివరించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలు నిరుపేదలకు అందేలా కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అమలులో చేస్తున్న మహాలక్ష్మి పథకం గురించి వివరిస్తూ నూతన ప్రభుత్వం కొలువుదీరిన రెండు రోజుల్లోనే రెండు మానవీయ పథకాలను ప్రారంభించుకోవడం చాలా సంతోషమని, తెలంగాణ ఆడబిడ్డలను మహా లక్ష్ములను చేయాలన్న ప్రభుత్వ ఆలోచనలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రారంభించుకున్నామన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు మెరుగైన వైద్య సేవలు, సదుపాయాల విషయంలో ఏ వ్యక్తి ప్రాణాలు కోల్పోకూడదని, ప్రజల ఆరోగ్య భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిచ్చిన రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ ఆరోగ్యశ్రీ అనే పథకాన్ని ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా 5 లక్షల నుండి 10 లక్షల రూపాయల వరకు పెంచటం జరిగిందన్నారు. . పేదలందరికీ ఉచితంగా కార్పోరేట్ వైద్యసేవలు అందుబాటులోకి తెచ్చే ఈ పథకానికి డిసెంబర్, 9వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. అదేవిధంగా ప్రజాపాలన ద్వారా ప్రజల చెంతకే ప్రభుత్వ యంత్రాంగం వెళ్ళి ప్రభుత్వం ప్రకటించిన అభయహస్తం ఆరు గ్యారంటీల పథకాలకు ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించేందుకు ప్రజాపాలన కార్యక్రమాన్ని చేపట్టామని జిల్లా కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా 6 గ్యారంటీలలో భాగమైన మహాలక్ష్మి, గృహజ్యోతి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు,చేయుత పథకాల అమలు కొరకు 5 లక్షల 27వేల 492 దరఖాస్తులను స్వీకరించి ఆన్ లైన్ లో నమోదు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో రైతులకు పంట పెట్టుబడి సహాయం కింద 2023-24 యాసంగి సీజన్‌లో 3లక్షల 12 వేల 688 మంది రైతులకు రూ.172 కోట్ల 41 లక్షలు పంటపెట్టుబడిగా పంపిణీచేశారు. సాగునీటి పారుదలశాఖ ద్వారా జిల్లాలో నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ ఎడమ కాలువ ద్వారా ఒక లక్షా 46 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నామన్నారు. ఉదయ సముద్రం లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా లక్ష ఎకరాలకు సాగునీరు అందించడానికి నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నయన్నారు. ఫ్లోరైడ్ బారి నుండి ప్రజలను రక్షించడం కొరకు చేపట్టిన డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పనులు పురోగతిలో ఉన్నాయని, ప్రాజెక్ట్ నిర్మాణ పనులు పూర్తి అయిన పిదప 200 గ్రామాలకు త్రాగు నీరు 14 మండలాలకు 3 లక్షల 61 వేల ఎకరాలకు సాగునీరు కల్పించబడుతుందన్నారు. అనంతరం వైద్య,ఆరోగ్య శాఖ ద్వారా జిల్లా కేంద్రంలో రూ.275 కోట్ల తో కొత్త మెడికల్ కాలేజీ ఏర్పాటుకు భవన నిర్మాణం మంజూరు అయిందని,పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. రూ.23 కోట్ల 75లక్షలతో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నల్లగొండ నందు 50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్ మంజూరై పనులు మొదలు కానున్నాయన్నారు. నక్రేకల్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను ఏరియా ఆసుపత్రిగా ఉన్నతీకరణకు 32 కోట్ల రూపాయలు మంజూరై పనులు జరుగుచున్నాయని కలెక్టర్ వివరించారు.

విద్యుత్‌శాఖ ద్వారా జిల్లాలో 2లక్షల 29 వేల 838 మంది వ్యవసాయ వినియోగదారులు ఉచిత విద్యుత్ ద్వారా లబ్ది పొందుతున్నాయన్నారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో 8 వేల 235, 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు 6 వేల 439 కొత్త వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఇవ్వడం జరిగిందన్నారు. రూ.30 కోట్ల18 లక్షలతో 15 విద్యుత్ ఉప కేంద్రముల నిర్మాణ పనులు వివిధ దశలలో పురోగతిలో ఉన్నాయన్నారు. అదేవిధంగా వివిధ శాఖల ద్వారా జరుగుతున్న అభివృద్ధి పనులను వివరించారు. జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధికి నిర్మాణాత్మక రీతిలో సహకారం, సూచనలు అందజేయుచున్న గౌరవ తెలంగాణ రాష్ట్ర శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, గౌరవ రోడ్లు,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖా మాత్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి,జిల్లా పరిషత్ ఛైర్మన్ బండా నరేందర్‌రెడ్డి,శాసన మండలి సభ్యులు, గౌరవ శాసన సభ్యులు, ప్రజా ప్రతినిధులు అందరికీ ఈ సందర్భంగా కలెక్టర్ దయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. జిల్లా ప్రజలకు సత్వర న్యాయం అందించేందుకు కృషి చేస్తున్న ప్రధాన న్యాయమూర్తికి, శాంతి భద్రతలను పరిరక్షిస్తున్న సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ నల్లగొండకి, వివిధ శాఖల జిల్లా ఉద్యోగులకు, బ్యాంకర్లకు, స్వచ్ఛంద సేవా సంస్థలకు, ప్రభుత్వ పథకాల సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేసి జిల్లా ప్రజలను చైతన్యపరుస్తున్న మీడియా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ చందన దీప్తి, జడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీలు కోటిరెడ్డి, నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా గణతంత్ర దినోత్సవం









**హాలియా, ప్రభాతవార్త జనవరి 26:**
75వ గణతంత్ర దినోత్సవాన్ని అనుముల మండలంలో, హాలియా మున్సిపాలిటీలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో అజ్మీరా దేవిక తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్ఆర్వో జయశ్రీ, సీఐ కార్యాలయంలో సీఐ గాంధీనాయక్, పోలీస్ స్టేషన్‌లో ఎస్.ఐ. శోభన్‌బాబు, హాలియా మున్సిపాలిటీ కార్యాలయంలో కమీషనర్ కందిమళ్ల వీరారెడ్డి, మార్కెట్ కార్యాలయంలో మార్కెట్ కార్యదర్శి జొన్నలగడ్డ వెంకట్‌రెడ్డి, జెడ్‌పీహెచ్ఎస్‌లో గుండా కృష్ణమూర్తి, పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలో జాతీయ జెండాను అవిష్కరించారు.

**కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో:** అనుముల మండల కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో హాలియాలోని పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో నాయకులు మలిగిరెడ్డి లింగారెడ్డి కాకునూరి నారాయణగౌడ్, యడవల్లి నరేందర్‌రెడ్డి, రావుల రాంబాబు, గౌని రాజారమేష్‌యాదవ్, వర్కాల శ్రీనివాస్‌రెడ్డి, వర్కాల సుధాకర్‌రెడ్డి, అన్నెపాక శ్రీనివాస్, రాజేందర్‌రెడ్డి, చెరుపల్లి ముత్యాలు, నామని సుధాకర్, పిల్లి అంజనేయులు, కొండలు, అన్వరుద్దీన్, మజార్, లక్ష్మణ్‌రావు, మురళి, నెర్మటి వెంకట్‌రెడ్డి, సైదులు, మద్దిమడుగు కిశోర్, సింగారపు నగేష్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్ కార్యాలయంలో:** హాలియాలోని బీఆర్ఎస్ క్యాంపు కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు కూరాకుల వెంకటేశ్వర్లు జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ జవ్వాజి వెంకటేశ్వర్లు, వడ్డే సతీష్‌రెడ్డి, నల్లగొండ సుధాకర్, నల్లబోతు వెంకటయ్య, రావుల లింగయ్య, సురభి రాంబాబు, శ్రీనివాసరెడ్డి, మాతంగి కాశయ్య, దుర్గారావు, రామలింగం, సైదాచారి, అంజనేయులు, అశోక్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

**బీజేపీ అధ్వర్యంలో:** హాలియాలోని నిర్మల హాస్పటల్ వద్ద బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ రవికుమార్ నాయక్ జాతీయ జెండాను అవిష్కరించారు. కార్యక్రమంలో చలమల వెంకట్‌రెడ్డి, చెన్ను వెంకట్‌నారాయణరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, డాక్టర్ వెంకటేశ్వర్లు, దత్తునాయక్, సురేందర్‌నాయక్, నరేష్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

**టైం పాఠశాలలో:** హాలియాలోని టైం పాఠశాలలో డైరెక్టర్లు మందా నరేందర్‌రెడ్డి, కత్తి కోటిరెడ్డిలు జెండాను అవిష్కరించారు. విద్యార్థులు ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**కృష్ణవేణి పాఠశాలలో:** హాలియాలోని కృష్ణవేణి పాఠశాలలో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు నృత్య ప్రదర్శన నిర్వహించారు. అనంతరం క్రీడల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో డైరెక్టర్లు నిమ్మల లక్ష్మారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రఘువీరాచారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**న్యూకిడ్స్ పాఠశాలలో:** న్యూకిడ్స్ పాఠశాలలో విద్యార్థులు జాతీయ నాయకుల వేషదారణలో అలరించి హాలియా పురవీధుల్లో ర్యాలీ నిర్వహించి గాంధీ, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఒకరిపై ఒకరు ఫిరమిడ్ అకారంలో నిలబడి జాతీయ జెండాను ఎగురవేశారు.

# ఘనంగా గణతంత్ర్య దినోత్సవ వేడుకలు







**చౌటుప్పల్, జనవరి 26 ప్రభాతవార్త**
చౌటుప్పల్ మండలంలో 75వ గణతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వాడ వాడల మువ్వన్నెల జెండాలు రెపరెపలాడాయి. పల్లె పల్లెలో పండగ వాతావరణం చోటుచేసుకుంది. చౌటుప్పల్ జూనియర్ సివిల్ జడ్జీ కోర్టులో జడ్జీ మహంతి వైష్ణవి, ఆర్డిఓ కార్యాలయంలో ఆర్డిఓ జగన్నాధరావు, మండల తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ హరిక్రిష్ణ, మండల పరిషత్ కార్యాలయం ముందు ఎంపిడిఓ బి.సందీప్‌కుమార్, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ ఎస్.బాస్కర్‌రెడ్డి, ఎసిపి కార్యాలయంలో ఎసిపి మొగిలయ్య, పోలీస్ స్టేషన్‌లో పోలీస్ ఇన్స్‌పెక్టర్ దేవేందర్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ కృష్ణయ్య, ఎఎస్ఐ కాట్రగడ్డ శ్రీనివాస్, ఇద్దయ్యలు, బాలికల గురుకుల పాఠశాలలో ఇంచార్జీ ప్రిన్సిపల్ మణిమాల, సింగిల్‌విండో కార్యాలయంలో సిఇఓ రమేష్, ఓఎ కార్యాలయంలో ముత్యాల నాగరాజు, మార్కెట్ కార్యాలయంలో కార్యదర్శి వి.రవీందర్‌రెడ్డి, రెడ్‌క్రాస్ ఆద్వర్యంలో చైర్మన్ ఢిల్లీ శంకర్‌రెడ్డి, జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. గ్రామ గ్రామాన పంచాయతీ కార్యాలయాల్లో సర్పంచులు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. రాజీవ్ ట్రస్టు భవన్ ముందు డా॥రావుల మాధవరెడ్డి, బిఆర్ఎస్ భవన్‌లో టిడిపి అధ్యక్షులు హన్మబాయి, కార్మిక సంఘాలు, రాజకీయ పార్టీల కార్యాలయాల్లో సైతం పార్టీల నాయకులు పతాకాలను ఆవిష్కరించారు. వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, ఎంపిపి తాడూరి వెంకట్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మాజీ జెడ్పీటిసి పెద్దిటి బుచ్చిరెడ్డి, బార్ అసోసియేషన్ ప్రతినిధులు, మున్సిపల్ కౌన్సిలర్లు, ఎంపిటిసిలు, ఆయా గ్రామాల్లో జరిగిన వేడుకల్లో సర్పంచులు, కార్యదర్శులు తదితరులున్నారు.

# క్రీడలతో స్నేహ సంబంధాలు మెరుగవుతాయి: ఎమ్మెల్సీ

**హాలియా, ప్రభాతవార్త జనవరి 26:**
క్రీడలతో వ్యక్తులు, గ్రామాల మధ్య స్నేహ సంబంధాలు మెరుగవుతాయని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. పెద్దవూర దివంగత ఎంపీడీవో దుబ్బ శ్యామ్ జ్ఞాపకార్థం పంచాయతీ రాజ్ సెక్రటరీల అధ్వర్యంలో అనుముల మండలం శ్రీనాథపసురం గ్రామంలోని శ్రీకృష్ణ బీపీఈడీ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్న నాగార్జునసాగర్ నియోజకవర్గ పంచాయతీ కార్యదర్శుల క్రికెట్ టోర్నమెంట్‌లో గెలుపొందిన వారికి శుక్రవారం బహుమతులను అందజేసి మాట్లాడారు. ఈసందర్భంగా పోటీల్లో మొదటి బహుమతి సాధించిన నిడమనూరు జట్టుకు ఎమ్మెల్సీ కోటిరెడ్డి, జిల్లా పంచాయతీ శాఖ అధికారి విష్ణువర్ధన్‌రెడ్డిలు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో పెద్దవూర ఎంపీపీ చెన్ను అనురాధసుందర్‌రెడ్డి, సర్పంచ్ నడ్డి లింగయ్య, హుజూర్‌నగర్ ఎమ్ఆర్వో నాగార్జునరెడ్డి, శ్యామ్ సతిమణి మాధవి, సత్యనారాయణరాజు, నిరంజన్, ఖాసీం, డాకునాయక్, వివిధ గ్రామాల పంచాయతీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్ర ఇన్నోవేషన్ సెల్-2024 విలేజ్ ఇన్నోవేషన్ అవార్డుకు ఎంపికైన తోటకూర ప్రవీణ్

**చౌటుప్పల్, జనవరి 26 ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్ర ఇన్నోవేషన్ సెల్–2024 సం.రానికి గాను విలేజ్ ఇన్నోవేషన్ అవార్డుకు చౌటుప్పల్ మున్సిపాలిటీలోని తాళ్లసింగారం గ్రామానికి చెందిన తోటకూర ప్రవీణ్ ఎన్నికయ్యారు. ఈ మేరకు 75వ గణతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా టిఎస్ఐసి ద్వారా పొందిన అవార్డును స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు శుక్రవారం ప్రవీణ్‌కు అందజేసి అభినందించారు. కేవలం 10వ తరగతి చదువుకుని రైతులకు తక్కువ ఖర్చుతో ఉపయోగపడే ఆటోమెటిక్ స్ప్రేయర్, కోళ్ల ఫారంలో ఆటోమేటిక్‌గా నీటి సరఫరా, ఆటోమేటిక్‌గా వీధి దీపాలు వెలిగించే పరికరం, నీటి సంప్ ఆటోమేటిగ్గా సెల్‌ఫోన్‌తో ఎక్కడి నుంచి అయిని నిర్వహించే పరికరం, దొంగలు వస్తే సెల్‌ఫోన్‌కు అలారం వచ్చే పరికరాలను తయారు చేయడం అభినందనీయమని మున్సిపల్ చైర్మన్ రాజు అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎస్.భాస్కర్ రెడ్డి, కౌన్సిలర్ బత్తుల రాజ్యలక్ష్మి స్వామిగౌడ్ తదితరులున్నారు.

# ఘనంగా 75వ గణతంత్ర్య దినోత్సవ వేడుకలు

**సంస్థాన్‌నారాయణపురం, జనవరి 26 ప్రభాతవార్త**
సంస్థాన్ మండల వ్యాప్తంగా భారత 75వ గణతంత్ర్య దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ క్రాష్ణ, ఎండిఓ కార్యాలయంలో ఎంపిడిఓ రాములు, స్థానిక పోలీస్ స్షేన్‌లో ఎస్ఐ రాఘవేందర్‌లు జాతీయ జెండాలను ఎగురవేశారు. మండల పరిదిలోని ఆయా గ్రామ పంచాయతీల్లో పంచాయతీ కార్యదర్శులు, ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలు వ్యాపార, వాణిజ్య సముదాయాల ముందు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ఈ వేడుకల్లో ఎంపిపి గుత్తా ఉమాదేవి ప్రేమ్‌చందర్‌రెడ్డి, జెడ్పీటిసి వీరమల్ల భానుమతి వెంకటేశంగౌడ్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, ప్రజా ప్రతినిధులు తదితరులున్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**చిట్యాల, జనవరి 26, ప్రభాతవార్త:**



చిట్యాల మండల కేంద్రంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ దశరథ, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిడివో లాజరస్, మున్సిపల్ కార్యాలయం వద్ద కమీషనర్ రామ్ దుర్గారెడ్డి, పోలీస్ స్టేషన్ వద్ద సిఐ మహేష్, ఎస్ఐ రవి, మార్కెట్ కమిటి కార్యాలయం వద్ద కార్యదర్శి జానయ్య, గ్రంథాలయ వద్ద గ్రంథ పాలకుడు అనిల్, లారీ అసోసియేషన్ వద్ద అధ్యక్షుడు జగిని బిక్షం రెడ్డి, వివిధ యువజన సంఘాల వద్ద ఆయా సంఘాల బాధ్యులు, పాఠశాలలో పోస్ట్ ఆఫీస్, బ్యాంక్‌లలో, వివిధ పార్టీల జెండా దిమ్మెల వద్ద ఆయా బాధ్యులు జాతీయ జెండాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్‌రెడ్డి, వివిధ పార్టీల నాయకులు పోకల దేవదాసు, శేపూరి యాదయ్య, జడల చిన్న మల్లయ్య, పొన్నం లక్ష్మయ్య, మెండే సైదులు, పందిరి గీతా రమేష్, జిట్ట పద్మ, బొందయ్య, వరకంత నరేందర్‌రెడ్డి, కందటి రమేష్‌రెడ్డి, జిట్టా నగేష్, నూనె వెంకటస్వామి, ఎస్‌కె. షరీఫ్ తదితరులు ఉన్నారు.

# కార్మిక, వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలు అనుసరిస్తున్న....

## బిజెపిని గద్దె దించడం ఖాయం

*కోదాడ రూరల్, జనవరి 26 ప్రభాతవార్త*

కార్మిక, కర్షక, వ్యవసాయ కార్మిక వర్గం ఐక్యమై కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపిని గద్దె దించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలో సిఐటియు, తెలంగాణ రైతు సంఘం, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ కమిటీల ఆధ్వర్యంలో కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక, వ్యవసాయ, కార్మిక, వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ట్రాక్టర్, ఆటో, మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్‌చౌక్ వద్ద ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక, వ్యవసాయ, కార్మిక, వ్యతిరేక విధానాల మూలంగా దేశంలోని కార్మిక వర్గం, రైతాంగం, పేద ప్రజలందరూ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా కుదించడం జరిగిందని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయకుండా కార్మికులను మోసం



చేస్తుందని విమర్శించారు. అదే విధంగా రైతులకు ఉరితాడు బిగించే విధంగా తీసుకువచ్చిన మూడు రైతు వ్యతిరేక నల్ల చట్టాలను దేశంలోని రైతాంగం పోరాటం ద్వారా వెనక్కి తీసుకున్నట్లే తీసుకుని మళ్లీ వాటి అమలుకు ప్రయత్నం కొనసాగిస్తుందని ఆరోపించారు. రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర కల్పించకుండా రైతులను మోసం చేస్తుందన్నారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బుర్రి శ్రీరాములు, వ్యకాస జిల్లా అధ్యక్షుడు ముల్కలపల్లి రాములు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడే విధంగా గత యుపిఎ ప్రభుత్వం తీసుకువచ్చిన ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌ను తగ్గించి వ్యవసాయ కార్మికులను మోసం చేస్తుందన్నారు. కేంద్రంలోని బిజెపి అధికారంలోకి వచ్చి పదేళ్లు అవుతున్నా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా నిత్యావసర వస్తువుల ధరలను పెంచుతూ ప్రజలపై భారాలు మోపుతుందని విమర్శించారు. బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక, వ్యవసాయ, కార్మిక, వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ప్రజలను చైతన్యపరిచి వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని ఓడించాలన్నారు. సిఐటియు జిల్లా నాయకులు మిట్టగణుల ముత్యాలు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, దేవరం వెంకటరెడ్డి, బెల ంకొండ సత్యనారాయణ, చందా చంద్రయ్య, షేక్ సైదా, వేనేపల్లి వెంకటేశ్వరరావు, దాసరి శ్రీనివాస్, బాలేమియా, మరియన్న, సోమపంగు జానయ్య, ఆరె రామకృష్ణారెడ్డి, రాపోలు సూర్యనారాయణ, నాగటి చినరాములు, బచ్చలకూరి స్వరాజ్యం, జంపాల స్వరాజ్యం, బొమ్మగాని వెంకటేష్, కాసాని కిషోర్, గడ్డం వినోద్, వెలుగు మధు, చెరువేరా, తుమ్మ సతీష్, జూలకంటి కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

*కోదాడ రూరల్, జనవరి 26 ప్రభాతవార్త*

75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, స్వచ్ఛంధ సంస్థల ఆధ్వర్యంలో, మండల పరిధిలోని పలు గ్రామాల్లో ప్రజలు ఘనంగా నిర్వహించు కున్నారు. ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, ప్రగతి మహిళా మండలి, మున్సిపల్ కార్యాలయం, శాఖా గ్రంధాలయంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఎగురవేసి ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. భారత రాజ్యాంగం పౌరులకు అనుమతించిన నిబంధనలను, చట్టాలను గౌరవిస్తూ రాష్ట్ర, దేశ సుస్థిర అభివృద్ధికి తోడ్పడాలని ఆమె పిలుపునిచ్చారు. కోదాడ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సూర్యాపేట రోడ్డులో జరిగిన వేడుకల్లో క్లబ్ అధ్యక్షులు వంగవీటి నాగరాజు జెండాను ఆవిష్కరించారు. అదే విధంగా వెంకటేశ్వర కాలనీలో వాసవి యూత్ క్లబ్



ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో అధ్యక్షుడు ఇమ్మడి అనంత చక్రవర్తి జెండా ఎగురవేశారు. ప్రభుత్వ వైద్యశాలలో మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ దశరథ జెండా ఆవిష్కరించారు. అదే విధంగా మండల పరిషత్ కార్యాలయం, తహసీల్దార్, ఆర్డీవో, జూనియర్ సివిల్ కోర్టు, పిఎసిఎస్ కార్యాలయం, ట్రాఫిక్ పలీస్ స్టేషన్, డిఎస్పీ, పట్టణ, రూరల్ పోలీస్ స్టేషన్, ఎల్ఐసి, కోపరేటివ్ బ్యాంకుల ముందు ఆయా శాఖల అధికారులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ, కమీషనర్ వెంకటేశ్వరనాయక్, డిఎస్పీ ప్రకాష్, సిఐలు, ఎస్ఐలు, జడ్జి శ్యాంసుందర్, న్యాయ వాదులు, బార్ అసోసియేషన్ సభ్యులు, మహిళా మండలి అధ్యక్షురాలు నూనె సులోచన, పార సీతయ్య, వంగవీటి రామారావు, చింతకుంట్ల లక్ష్మీ నారాయణరెడ్డి, చల్లా లక్ష్మీనర్సయ్య, శ్రీనివాసరావు, జగిని ప్రసాద్, ఇమ్మడి రమేష్, బండారు శ్రీనివాసరావు, ఇమ్మడి సతీష్, ఆయా శాఖల అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు. అదే విధంగా బిఆర్ఎస్, టిడిపి పార్టీ కార్యాలయాల్లో గణతంత్ర దినోత్సవ వేడకలను ఘనంగా నిర్వహించారు. టిడిపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు కొల్లు నర్సయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఒరుగంటి ప్రభాకర్, జనపనేని కృష్ణారావు, సాతులూరి గురవయ్య, భాస్కర్, సైదులు, అమరావతి శ్రీనివాసరావు, చింతల కొండలు, గౌని శ్రీనివాస్‌గౌడ్, కోదాటి గురవయ్య, ఉల్లెందుల శ్రీనివాస్, గద్దె, మురళి, దుర్గారావు, తిరుమలరావు, వేమూరి విద్యాసాగర్, చాప గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

*మునగాల, జనవరి 26 ప్రభాతవార్త*

మండలంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలు, రాజకీయ పార్టీ కార్యాలయాలు, స్వచ్ఛంధ సంస్థల ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ జెండాలను ఎగురవేశారు. తహసీల్దార్ ఆంజనేయులు, ఎంఈవో సలీం షరీఫ్, సిఐ వీరరాఘవులు, ఎస్ఐ లోకేష్., ఎంపిడివో విజయలక్ష్మి, మండల వ్యవసాయాధికారి అనిల్‌కమార్, ప్రధానోపాధ్యాయులు సీతారామరాజు, సింగిల్‌విండో సీఈవో రాజుల బసవయ్య, గ్రంధాలయ అధికారి దేవబత్తిని లలితాదేవి, కెజిబివి స్పెషల్ ఆఫీసర్ బి. సునీత, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సాయిశ్వరి, ఆయా పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, గ్రామపంచాయితీల్లో పంచాయితీ కార్యదర్శులు జాతీయ జెండాలను ఎగురవేశారు. గణతంత్ర దినోత్సవ ప్రాధాన్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి యలకా బిందు, వైస్ ఎంపిపి కొలిశెట్టి బుచ్చిపాపయ్య, సర్పంచ్ చింతకాయల ఉపేందర్, జడ్పీటీసి నల్లపాటి ప్రమీలా శ్రీనివాస్, ఎంపిటిసిలు కాసర్ల కల్పన, ఉప్పుల రజిత, సర్పంచులు పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కూడా గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మండల పార్టీ అధ్యక్షుడు నాదెళ్ల గోపాల్‌రావు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో చలసాని మాధవరావు, జంగిలి గోపి, గాదెపర్తి మోహన్‌రావు, రాఘవేంద్రరావు, సైదా, అశోక్, గురునాథం, సైదులు, మల్లికార్జునరావు, కృష్ణ, లతీఫ్, రఘు తదితరులు పాల్గొన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చిల్లంచర్ల ప్రభాకర్, వంగవేటి గురుమూర్తి, ఒరుగంటి రవిలు రూ. 15 వేలు విలువ చేసే మోటార్ సామాగ్రిని పాఠశాలకు బహుకరించారు.






## మండలంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

*నడిగూడెం, జనవరి 26 ప్రభాతవార్త*

మండల కేంద్రమైన నడిగూడెం, చుట్టుపక్కల గ్రామాల్లో శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అధికారులు, పంచాయితీ కార్యదర్శులు తమ తమ కార్యాలయాల ముందు త్రివర్ణ పతాకాలను ఎగురవేశారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. తహసీల్దార్ హేమామాలిని, ఎంఈవో సలీం షరీఫ్, స్టేషన్ ఇంచార్జి అప్పారావు, ఎంపిడివో సయ్యద్ ఇమామ్, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్. ధనవిజయలక్ష్మి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం. సోమయ్య, మండల వ్యవసాయాధికారి రాజగోపాల్‌రావు, వెలుగు ఎపిఎం రామలక్ష్మి, ట్రాన్స్‌కో ఏఈ సైదా, ప్రధానోపాధ్యాయులు శోభన్‌బాబు, మల్లయ్య, మునీరోద్దీన్, కనకమ్మ, నడిగూడెం సింగిల్‌విండో చైర్మన్ పుట్టా రమేష్, గ్రంధాలయ అధికారి సర్వయ్య, పశు వైద్యాధికారులు అఖిల, రవికుమార్, కెజిబివి స్పెషల్ ఆఫీసర్ వెంకటరమణ, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ షరీఫ్, ఆయా పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, గ్రామపంచాయితీల్లో పంచాయితీ కార్యదర్శులు జాతీయ జెండాలను ఎగురవేశారు. గణతంత్ర దినోత్సవ ప్రాధాన్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు, సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి మల్లేష్ యాదవ్, జడ్పీటిసి బాణాల కవిత శ్రీనివాస్, ఎంపిటిసి గుండు శ్రీనివాస్, సర్పంచ్‌లు దేవబత్తిని వెంకటనర్సయ్య, పగడాల పద్మ ప్రభాకర్‌రెడ్డి, మొక్కా లక్ష్మీవీణ భిక్షపతి, వీరస్వామి, అనసూర్యమ్మ తదితరులు పాల్గొన్నారు. బిజెపి కార్యాలయంలో కూడా గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మండల పార్టీ అధ్యక్షుడు దున్నా సతీష్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొండయ్య, లతీఫ్, నాగరాజు, శోభారాణి, గురవయ్య, పరబ్రహ్మాచారి తదితరులు పాల్గొన్నారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కూడా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఎంఎస్‌పి మండల అధ్యక్షుడు మిట్టగణుపుల మోషె ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేశారు.

## అదనపు కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు తీసుకున్న తహసీల్దార్

*మునగాల, జనవరి 26 ప్రభాతవార్త*



జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో జరిగిన 15వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని 2023 అసెంబ్లీ ఎన్నికలు, వివిధ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఉద్యోగులకు నిర్వహించిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో తహసీల్దార్ ఆంజనేయులు ఉత్తమ అవార్డును జిల్లా జడ్జి, ఎస్పీ రాహుల్ హెగ్డే, అదనపు కలెక్టర్లు సిహెచ్. ప్రియాంక, వెంకటరెడ్డిల చేతుల మీదుగా కోదాడ నియోజకవర్గం నుండి ఉత్తమ తహసీల్దార్‌గా ఎంపికై అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ఆంజనేయులును పలువురు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# అంబరాన్నంటిన గణతంత్ర్య దినోత్సవ వేడుకలు

బీబీనగర్, జనవరి 26 (ప్రభాతవార్త)

బీబీనగర్ మండల వ్యాప్తంగా 75వ గణతంత్ర్య వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు కారా ్యలయాల ముందు జాతీయ పతాకాలను ఆవిష్కరించి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. క్రీడల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. తహశీల్దార్ కార్యాలయం ఎదుట తహశీల్దార్ శ్రీధర్ జాతీయ జెడాను ఎగురవేయగా, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ యుగేందర్, ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ శ్రీవాణి, ఎయిమ్స్‌లో డైరెక్టర్ వికాస్ బాటియా, సింగిల్‌విండో ముందు చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, పిహెచ్‌సి ముందు వైద్యాధికారి డా॥యాదగిరి, మండల మహిళా సమాఖ్యలో ఎపిఎం శ్రీనివాస్, గ్రామ పంచాయతీ వద్ద సర్పంచు మల్లగారి భాగ్యలక్ష్మీ శ్రీనివాస్‌గుప్తా, కాంగ్రెస్ కార్యాలయం ముందు మాజీ జెడ్పీ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి, బిఆర్ఎస్ కార్యాలయం ముందు రాచమల్ల శ్రీనివాస్, బిజెపి కార్యాలయం ముందు సుర్కంటి జంగారెడ్డిలు జాతీయ జెండాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమాల్లో ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్, జెడ్పీటిసి గోళి ప్రణీత పింగల్‌రెడ్డి, ఎంపిటిసిలు పంజాల రామాంజనేయులుగౌడ్, గోళి నరేందర్‌రెడ్డి, టంటం భార్గవ్, డిప్యూటీ తహశీల్దార్ భగత్, ఎంపిఓ స్వాతి, రైతు సమన్వయ కమిటీ మాజీ అధ్యక్షులు బొక్క జైపాల్‌రెడ్డి, నాయకులు పోట్టోళ్ల శ్యామ్‌గౌడ్, సుర్కంటి సత్తిరెడ్డి, పంజాల పెంటయ్య, పంజాల వెంకటేశం, గడ్డం బాలక్రిష్ణ, సంకూరి నాగరాజు, కురుమిళ్ల కృష్ణారెడ్డి, బెండ ప్రవీణ్, నారగోని మహేష్, దస్తగిరి, బీరం సతీష్ తదితరులున్నారు.

## అర్హులైన పట్టభద్రులు ఓటు హక్కు నమోదు చేసుకోవాలి : తహశీల్దార్ శ్రీధర్

బీబీనగర్, జనవరి 26 (ప్రభాతవార్త)

అర్హులైన పట్టభద్రులు తమ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని తహశీల్దార్ శ్రీధర్ తెలిపారు. మండల కేంద్రంలో శుక్రవారం ఆయన విలేకర్ల తో మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ప్రతి సారి పట్ట భద్రులందరూ తమ ఓటు హక్కు కోసం నమోదు చేసుకోవాల్సి నందేనన్నారు. ఓటు నమోదు ఫారం 18 ద్వారా ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. 2023 నవంబర్ 1 నాటికి డిగ్రీ పూర్తి అయి మూడేళ్లు నిండిన వారందరూ దరఖాస్తులకు అర్హులన్నారు. ఫిబ్రవరి 6వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు తెలిపారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగిన ప్రతి సారి ఓటు హక్కు కోసం నమోదు చేసుకోవాల్సిందేనని తెలిపారు. 2021 మార్చిలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసినప్పటికీ మళ్లీ ఈ సారి జరిగే ఎన్నికల కోసం తప్పనిసరిగ్గా తిరిగి నమోదు చేసుకోవాలని ఆయన తెలిపారు.

## మృతురాలి కుటుంబానికి మున్సిపల్ చైర్మన్ పరామర్శ

చిట్యాల, జనవరి 26, (ప్రభాతవార్త):



మున్సిపాలిటీ పరిధిలోని 02వ వార్డుకు చెందిన సరికొండ ముత్తమ్మ అనారోగ్యంతో మృతి చెందరు. మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్‌రెడ్డి ముత్తమ్మ మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్, మాజీ జెడ్పిటిసి చేపూరి యాదయ్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జడల చిన్నమల్లయ్య, స్థానిక కౌన్సిలర్ కోనేటి కృష్ణ, ఇబ్రహీం, గంగాపురం గణేష్, బొబ్బిల రాంరెడ్డి తదితరులు ఉన్నారు.

## టిఎస్‌యుటిఎఫ్ చిట్యాల మండల శాఖ నూతన కార్యవర్గం ఎన్నిక

చిట్యాల, జనవరి 26, (ప్రభాతవార్త):

టిఎస్‌యుటిఎఫ్ చిట్యాల మండల శాఖ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్రవారం జరిగిన కార్యవర్గ సమావేశంలో నూతన అధ్యక్షునిగా బొప్పని యాదయ్య, ప్రధాన కార్యదర్శి ఏశమళ్ళ నాగయ్య, ఉపాధ్యక్షులుగా రంగా రామలింగయ్య, వీసం స్వరూప రాణి, కోశాధికారిగా కుర్రె శ్రీనివాసులు, మహాసభల ప్రతినిధులుగా దాసరి శ్రీరాములు, ఎన్.శ్రీధర్, అశ్రఫ్ అలీలతో పాటు ఇతర కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈకార్యక్రమానికి ఎన్నికల అధికారిగా పగిడిపాటి నరసింహ, పరిశీలకులుగా నర్ర శేఖర్ రెడ్డి వ్యవహరించారు.

## కల్లుగీత సహకార సంఘం అధ్యక్షులుగా సంగెం సత్యనారాయణ

గుర్రంపోడ్, జనవరి 26, (ప్రభాతవార్త):



గుర్రంపోడ్ మండల చామలేడు గ్రామం కల్లుగీత సహకార సంఘం అధ్యక్షులుగా సంగెం సత్యనారాయణ ఎన్నికైనట్లు శుక్రవారం ఆ సంఘం ఎన్నికల అధికారి దశరథ ప్రకటించారు. ఉపాధ్యక్షులుగా కట్ట రాములు, కార్యదర్శిగా పగడాల అంజయ్య, డైరక్టర్లుగా సోమ అంజయ్య, ముత్యం, సింగయ్య, యాదయ్య, కె.యాదయ్య, కె. శంకర్, ఎన్నికైనట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు అయితగోని వెంకటేష్‌గౌడ్, సర్పంచ్ కట్ట చక్రవర్తి డైరక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సేవే లక్ష్యం : రాయరావుపేట సర్పంచు బొర్ర సంతోష రమేష్

బీబీనగర్, జనవరి 26 (ప్రభాతవార్త)

జుప్రతి నిమిషం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సేవ చేయడమే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు సర్పంచు బొర్ర సంతోష రమేష్ అన్నారు. మండలంలోని రాయరావుపేట గ్రామంలో గల ప్రాథమిక పాఠ శాల, ఎస్సీ కాలనీలోని ప్రాథమిక పాఠశాలల్లోని విద్యార్థులకు సమకూర్చిన షూజులను ఆయన శుక్రవారం పంపిణీ చేశారు. అలాగే గ్రామంలోని డప్పు కళాకారులకు డప్పు వాయిద్యాలను తన సొంత నిధులతో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఏ కష్టం వచ్చినా తాను అందుబాటులో ఉండి వారి కష్ట సుఖాల్లో పాలుపంచుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచు నాపబోయిన శ్రీనివాస్, వార్డు సభ్యులు చినాల వెంకటేశం, రంగోళ్ల మంజుల జంగయ్య, ఎరుకల జ్యోతి, నాగరాజు, ఎరుకల సత్యనారాయణ, రొంపి మాధవి సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి కిషన్, ప్రధానోపాధ్యాయులు భాస్కర్, గ్రామ శాఖ అధ్యక్షులు ఎరుకల సుమన్, ఉపాధ్యక్షులు రొంపి ఆనంద్, మాజీ అధ్యక్షులు ఐలేష్, దేవాలయ కమిటీ చైర్మన్ కోట్ల పెంటేష్, నాయకులు దర్శన్, గంగదారి శంకరయ్య, రాము, నాగరాజు, కమలాకర్, చినాల నర్సింహా, మహేష్, పండాల సుధాకర్, రాపోలు రమేష్, సంజీవ, రొంపి కుమార్, బండారి కుమార్, రొంపి భరత్, రొంపి బాలచందర్, బండారి యాదయ్య, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులున్నారు.

## సొంత ఊరికి సేవ చేస్తా

బీబీనగర్, జనవరి 26 (ప్రభాతవార్త)

సొంత ఊరికి సేవ చేయాలన్న లక్ష్యంతోనే గ్రామంలో పలు సేవా కార్యక్రమాలను చేపడుతున్నామని ప్రముఖ వ్యాపారవేత్త రంగా పద్మ సుదర్శన్ గౌడ్ పేర్కొన్నారు. మండలంలోని కొండమడుగు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో తన సొంత నిధులతో రంగ నర్సయ్యగౌడ్ జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన కళా తోరణాన్ని ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ సొంత ఊరికి సేవ చేయడం భగ వంతుడు నాకు ఇచ్చిన అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచు కడెం లతా రాజేష్‌బాబు, ఉప సర్పంచు రంగ కృష్ణవేణి గోపాల్‌గౌడ్, బాషబోయిన పెంటయ్య, బండమీది జంగయ్య, వాటికి సంజీవరెడ్డి, గార్లపాటి కృష్ణమూర్తి, కడెం చంద్రశేఖర్, శివగల్ల ఇస్తారి, కడెం సాయిలు, దేశం ముత్యాలు, బత్తుల శ్రీనివాస్, బోనగిరి స్వామి, పంజాల అంజి, దేశం శ్రీనివాస్‌గౌడ్, కనకబోయిన రాజు, మల్లేశం, ఆరుమూళ్ల శ్రీకాంత్, పాఠశాల ప్రధానోపాధ్యా యులు తదితరులున్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

మునుగోడు జనవరి 26 (ప్రభాతవార్త)



మండలకేంద్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో అధికారులు శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల సమీకృతసముదాయ ఆవరణ, తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ఎం.నరేందర్, మండల అభివృద్ధి కార్యాలయంలో ఎంపిపి కర్నాటి స్వామియాదవ్, వ్యవసాయశాఖకార్యాలయంలో ఏడిఏ నాగయ్య, సంఘమిత్ర కార్యాలయంలో మండల అధ్యక్షురాలు రుక్మిణి, శిశు సంక్షేమశాఖ కార్యాలయంలో సిడిపిఓ కవిత, ఆర్అండ్‌బి కార్యాలయంలో ఏఈ శిరీష్, స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ వెంకటేశ్వర్లు, గ్రామపంచాయితీ కార్యాలయంలో సర్పంచ్ మిర్యాల వెంకటేశ్వర్లు, ప్రభుత ్వ, ప్రైవేట్ పాఠశాలల్లో, అలాగే వివిధ గ్రామాలలో గ్రామసర ్పంచ్‌లు మువ్వన్నెల జెండా ఎగురవేశారు. ఈ కార్య క్రమంలో ఎంపిడివో ఆర్.భాస్కర్, సూపరిండెంట్ విజయభాస్కర్,డిప్యూటి తహసిల్దార్ నరేష్, వ్యవసాయ మండల అధికారి శ్రీనివాస్‌గౌడ్, మండల పంచాయితీ అధికారి సుమలతరెడ్డి, ఏపిఎం శ్రీదేవి, ఏపివో శినయ్య, రెవిన్యూ ఇన్స్‌పెక్టర్ నాగరాజు, సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్, ఏసీడిపివో వెంకటమ్మ, ఐకెపి సిసిలు అంజయ్య, నరసింహ, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు సరస్వతి, రంగమ్మ,కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పద్మశ్రీ అవార్డుకు ఎంపిక పట్ల హర్షం

చిట్యాల, జనవరి 26, (ప్రభాతవార్త):



మహాకవిదాశరథి అవార్డు పురస్కార గ్రహీత కూరేళ్ళ విటలాచార్యను కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డుకు ఎంపిక చేయడం పట్ల చిట్యాల మండల స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో హర్షం వ్యక్తం చేశారు. బాణాసంచా కాల్చి ప్రదర్శన నిర్వహించారు. మండల స్వర్ణకార సంఘం అధ్యక్షులు చొల్లేటి ఓం ప్రకాష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వెంకట రమణ, రాజు, చొల్లేటి అంజయ్య, అంజయ్య, కటకం హరి, దామోదర్ చారి, చొల్లేటి నర్సింహాచారి, ఉమాశంకర్, శ్రీకాంత్, లక్ష్మయ్య, జగన్, మోహనాచారి, అరవింద్, వెంకటచారి తదితరులు ఉన్నారు.

## బాలల కథల బండి పుస్తకానికి పురస్కారం

**చిట్యాల రూరల్, జనవరి 26, ప్రభాతవార్త:** ఉమ్మడి నల్లగొండ జిల్లా విద్యార్థులు రాసిన కథలతో 2022లో వెలువరించిన బాలల కథల బండి పుస్తకం డాక్టర్ చింతోజు బ్రహ్మయ్య బాలమణి పురస్కారానికి ఎంపిక కావడం పట్ల ఆ పుస్తక సంపాదకులు పెరుమాళ్ళ ఆనంద్, పొట్టబత్తిని రామకృష్ణులు హర్షం వ్యక్తం చేశారు. చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఆ పుస్తక సంపాదకులను గురువారం ఆపాఠశాల ప్రధానోపాధ్యాయులు పందిరి రమేష్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు శాలువాలు కప్పి అభినందించారు. అనంతరం పురస్కార పత్రాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా పుస్తక సంపాదకులు మాట్లా డుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని పిల్లల్లో సృజనాత్మక, సాహిత్య ప్రక్రియలను పెంపొందించేందుకు కథలు రాయించి పుస్తకంగా వెలువ రించామని తెలిపారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు అరుణకుమారి, యాదయ్య, సూర్యప్రకాశ్, నర్సింహ్మా, నీరజ, బిఆర్ రాజు, మధుసూదన్, జయశ్రీ విద్యార్థులు భవ్య, శరణ్య, భార్గవి తదితరులు పాల్గొన్నారు.



# మహనీయుల ఆశయ సాధనకు కృషి చేయాలి

*కోదాడ రూరల్, జనవరి 26 ప్రభాతవార్త*

భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి ఒక్కరు రాజా ్యంగ స్ఫూర్తికి అనుగుణంగా, ప్రజాస్వామ్య పరిరక్షణే ధ్యేయంగా నడుచుకోవాలని బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ స్పూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. భారత రాజ్యాంగ నిర్మాతలకు నివాళులర్పిస్తున్నట్లు పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుని వారి ఆదర్శాలకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగంలోని విలువలు, హక్కుల కోసం పాటుపడాలన్నారు. సా ్వతంత్ర్యం కోసం మన జాతీయ పోరాటానికి స్ఫూర్తి ఇచ్చిన సత్యం, అహింస, శాంతి, సంఘీభావం, సార్వత్రిక, సౌభ్రాతృత్వం, గొప్ప ఆదర్శాలకు తిరిగి అంకితం చేసే రోజుగా గణతంత్ర దినోత్సవం జరుపుకుంటారన్నారు. ఈ కార్యక్రమలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పైడిమర్రి సత్యబాబు, జడ్పీ కోఆప్షన్ జానిమియా, పట్టణ అధ్యక్షుడు



చందు నాగేశ్వరరావు, వెంపటి మధు, చల్లా ప్రకాష్, నిజాముద్దీన్, రహీం, మేదర లలిత, షఫీ, సాదిఖ్, చింతల నాగేశ్వరరావు, మాజీ జడ్పీటీసి ఉపేందర్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, గట్ల కోటేశ్వరరావు, గంధం పాండు, మొలుగూరి నాగరాజు, పిట్టల భాగ్యమ్మ, సీమ శ్రీనివాస్, ముత్తవరపు రమేష్, శ్రీధర్, సుందర్‌బాబు, గోపాల్, వంశీ తదితర నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పలు గ్రామాలలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

*గుర్రంపోడ్, జనవరి 26, ప్రభాతవార్త:*

గుర్రంపోడ్ మండల పరిధిలో గల పలు గ్రామాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకోవడం జరిగింది. పాశంవారి గూడెంలో గ్రామ సర్పంచ్ పాశం అలివేలమ్మ గోపాల్‌రెడ్డి జెండా ఎగురవేసి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాశం గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ అసలు గణతంత్ర దినోత్సవం శుక్రవారం ఎందుకు జరుపుకుంటున్నామంటే దేశానికి స్వాతంత్రం 1945 ఆగస్టు 15న వచ్చింది. అలాగనే 1950 జనవరి 26నుంచి రాజ్యాంగం అమల్లోకి వచ్చింది. కాబట్టి అదే తేదిన రిపబ్లిక్ డే జరుపుకుంటామని భావిస్తారు. ఇందులో కాస్త నిజం లేకపోలేదు దీని వెనుక బలమైన కారణం ఉంది. వాస్తవానికి భారత



రాజ్యాంగాన్ని 1949 నవంబర్ 26న ఆమోదించారు. అమలు చేసే తేదికి ఒక ప్రాముఖ్యత ఉండాలనే ఉద్దేశంతో రెండు నెలలు వేచి ఉన్నారు. కాబట్టి జనవరి 26న గణతంత్ర దినోత్సవం వేడుకలను జరుపుకోవడం మొదలుపెట్టారని తెలియజేశారు. ఈకార్యక్రమంలో లక్ష్మణాచారి, నేతాల ఈదమ్మ, సెక్రటరీ రమేష్,ఆశా వర్కర్ పాశం శ్రీలత, అంగన్వాడీ హెల్పర్ సత్తమ్మ, గ్రామ పెద్దలు పాశం భూపతిరెడ్డి, పాశం వెంకట్‌రెడ్డి, పాశం సత్తిరెడ్డి, పాశం పర్వత్‌రెడ్డి, పాశం దామోదర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చిరంజీవి, వెంకయ్యనాయుడులకు పద్మవిభూషణ్ పట్ల హర్షం

*మునగాల, జనవరి 26 ప్రభాతవార్త*

మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, సినీ నటుడు మెగాస్టార్ చిరంజీవిలకు భారత ప్రభుత్వం దేశంలోనే రెండవ అత్యున్నత పౌర పురస్కారం పద్మ విభూషణ్ ప్రకటించడం పట్ల మండల పరిధిలోని నర్సింహాపురం గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త వేమూరి సత్యనారాయణ హర్షం ప్రకటించారు. విద్యార్థి రాజకీయాల నుండి ఉపరాష్ట్రపతి స్థాయి వరకు సుదీర్ఘ కాలం దేశ ప్రజలకు చేసిన సేవలకు గుర్తింపుగా ప్రభుత్వం పద్మ విభూషణ్ అవార్డుకు ఎంపిక చేయడం అభినందనీయమన్నారు. అదే విధంగా ఎటువంటి అండదండలు లేకుండా సినీ రంగంలో అంచెలంచెలుగా ఎదుగుతూ అనేక అవార్డులు, రివార్డులు సాధించడంతో పాటు చిరంజీవి చారిటబుల్ ట్రస్టు ద్వారా రక్త, నేత్రదాన శిబిరాలు చేపట్టడంతో పాటు కరోనా సమయంలో చిత్రసీమలోని కార్మికులను ఆదుకునేందుకు సంస్థను ఏర్పాటు చేసి విరాళాలు సేకరించిన చిరంజీవికి భారత ప్రభుత్వం పద్మవిభూషణ్ అవార్డుకు ఎంపిక చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్‌లో ఇలాంటి కార్యక్రమాలు చేసే వారికి సమాజంతో పాటు ప్రభుత్వాలు కూడా గుర్తించి అరుదైన గౌరవాలు, పురస్కాలు దక్కుతాయని ఇందుకు ఉదాహరణ వీరేనని అందుకే ప్రతి ఒక్కరు సామాజిక సేవా దృక్పథంతో పనిచేయాలన్నారు.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

*మునగాల, జనవరి 26 ప్రభాతవార్త*

వాసవి క్లబ్ గ్రేటర్ మునగాల ఆధ్వర్యంలో శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ వంగవేటి వెంకటగురుమూర్తి సందేశాన్ని అందించారు. దేశ సా ్వతంత్ర్యం కోసం పోరాడిన ఎందరో అమరవీరులను, త్యాగమూర్తులను స్మరించుకుంటూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన వాసవి క్లబ్ అధ్యక్షుడు కాపర్తి మణికంఠకుమార్ జాతీయ జెండాను ఎగురవేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ వంగవేటి గురుమూర్తి, ఆర్యవైశ్య పెద్దలు వాసా శ్రీనివాసరావు, పివిడి ప్రసాద్, చక్క కిషోర్, చిల్లంచర్ల శ్రీనివాసరావు, జగిని ప్రసాద్, చల్ల లక్ష్మీనర్సయ్య, ఇమ్మడి సతీష్, బండారు శ్రీనివాసరావు, బెలిదె భరత్, ఆర్యవైశ్య పెద్దలు, వాసవి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



# రెపరెపలాడిన తిరంగా జెండా

*అనంతగిరి, జనవరి 26 ప్రభాతవార్త*



మండలంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలు, రాజకీయ పార్టీ కార్యాలయాలు, స్వచ్ఛంధ స ంస్థల ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ జెండాలను ఎగురవేశారు. తహసీల్దార్ రవికుమార్, ఎంఈవో సలీం షరీఫ్, ఎస్ఐ అనిల్‌కుమార్‌రెడ్డి. ఎంపిడివో విజయ, డాక్టర్ రంజిత్‌కుమార్‌రెడ్డి, డాక్టర్ లక్ష్మీప్రసన్న, మండల వ్యవసాయాధికారి అందె సతీష్, ప్రధానోపాధ్యాయులు, సింగిల్‌విండో సీఈవో సైదులు, ఆయా పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, గ్రామపంచాయితీల్లో పంచాయితీ కార్యదర్శులు జాతీయ జెండాలను ఎగురవేశారు. గణతంత్ర దినోత్సవ ప్రాధాన్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చుండూరు వెంకటేశ్వర్లు, సర్పంచ్ వేనేపల్లి వెంకటేశ్వరరావు, జడ్పీటీసి కొణతం ఉమ, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న విద్యార్థుల నృత్య ప్రదర్శన

*నడిగూడెం, జనవరి 26 ప్రభాతవార్త*

మండలంలోని సిరిపురం ఉన్నత పాఠశాల విద్యార్థులు గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎస్పీ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. 61 మంది విద్యార్థులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనను వివిధ శాఖల అధికారులు తిలకించారు. విద్యార్థులను అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు చదువుతో పాటు క్రీడా, సాంస్కృతిక రంగాలలో రాణించాలన్నారు. కలెక్టర్ ఎస్. వెంకట్రావ్, ఎస్పీ రాహుల్‌హెగ్డే, జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను స్వీకరించారు. ప్రధానోపాధ్యాయుడు యలమర్తి శౌరిని అభినందించారు. విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉమావతి, అశోక్, వెంకటరెడ్డి, షాకీర్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపిలో చేరిక

*నడిగూడెం, జనవరి 26 ప్రభాతవార్త*



మండల కేంద్రమైన నడిగూడెంలో పలువురు శుక్రవారం బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. చిలకా బాలకృష్ణ ఆధ్వర్యంలో పలువురిని బిజెపిలోకి ఆహ్వానించారు. మండల పార్టీ అధ్యక్షుడు దున్నా సతీష్ వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలో చేర్చుకున్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరేందుకు పలు పార్టీల కార్యకర్తలు ముందుకు వస్తున్నారన్నారు. జరగబోయే లోక్‌సభ ఎన్నికల్లో ఐక్యంగా పనిచేసి బిజెపి అభ్యర్థులను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు లతీఫ్, మేకల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలి

నడిగూడెం, జనవరి 26 ప్రభాతవార్త ; ఈ నెల 29న హైద్రాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి ఎమ్మార్పీఎస్ సదస్సును విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ టిఎస్ రాష్ట్ర కార్యదర్శి బాణాల అబ్రహాం కోరారు. రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య, కోర్ కమిటీ సభ్యులు చింతాబాబు మాదిగ ఆధ్వర్యం లో జరిగే సదస్సుకు పెద్ద ఎత్తున కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ మేరకు గ్రామాల్లో ప్రచారం నిర్వహించినట్లు పేర్కొన్నారు. గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర కమిటీల భాద్యులు, కార్యకర్తలు హాజరు కావాలని, భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికను ఈ సదస్సులో నిర్ణయించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# లెక్చరర్స్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గం

**ప్రభాతవార్త, సూర్యాపేట ;** సూర్యాపేట జిల్లా తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్(టిజిఎల్ఎ) జిల్లా కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా జి. నవీన్‌కుమార్, ప్రధాన కార్యదర్శి ఎన్. ఈశ్వర్, రాష్ట్ర కౌన్సిలర్స్ సిహెచ్. కృష్ణ, వి. శ్రీనివాస్, పి. నాగయ్య, ఆర్. రమేష్‌శర్మ, అసోసియేట్ అధ్యక్షలు గా నాగుల్‌ఈరా, రవికుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్స్‌గా కొల్లు శ్రీనివాస్, గణేష్, కోశాధికారిగా బి. లక్ష్మయ్య, ఉపాధ్యక్షులుగా ఎం. ప్రతాప్, రమేష్, వెంకటేశ్వర రావు, జాయింట్ సెక్రటరీగా నర్సింహరాజు, ప్రదీప్, కుమార స్వామి, ఉపేందర్, మహిళా కార్యదర్శులుగా లలిత, గోపమణి, రజిత, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా నాగార్జున, రమేష్‌బాబు, దయాకర్, అద్వయి జర్ ్న కార్యదర్శిగా శ్రీనివాసరావు, స్పోక్స్ పర్సన్‌గా టి. వెంకటకృష్ణను ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షుడు కనకచంద్రం ఆధ్వర్యంలో వీరి ఎన్నిక జరిగింది.

# సామాజిక న్యాయం రాజ్యాంగ ఆశయం

**మునగాల, జనవరి 26 ప్రభాతవార్త ;** సామాజిక న్యాయం, సాంఘిక సమానత్వం రాజ్యాంగ ఆశయమని బహుజన స్టూడెంట్స్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, మండల పరిధిలోని జగన్నాధపురం గ్రామానికి చెందిన వెంపటి సైదులు మాదిగ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రపంచంలోనే అత్యుత్తమ రాజ్యాంగంగా భారత రాజ్యాంగం వెలుగొందుతుందన్నారు. ఇంతటి గొప్ప రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ప్రపంచంలోనే గొప్ప మేధావిగా ప్రశంసలు పొందుతున్నారన్నారు. రాజ్యాంగ నిర్మాణంలో రాజ్యాంగ పరిషత్ సభ్యులుగా డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్ తన వంతు పాత్రను పోషించారన్నాకనరు. కొంత మంది అగ్రకుల తత్వవాదులు అంటరానితనం నిర్మూలన, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల కల్పన అంశాలను రాజ్యాంగ పరిషత్‌లో ఆమోదం జరగకుండా వ్యతిరేకించిన సందర్భంగా అంబేద్కర్‌కు తోడుగా జగ్జీవన్‌రామ్ అగ్రకుల తత్వవాదులతో పోరాడి వారిని హెచ్చరించి ఆ అంశాలు రాజ్యాంగ పరిషత్ ఆమోదించేలా కృషి చేశారన్నారు. భారత రాజ్యాంగ అమలులోకి వచ్చిన దినోత్సవాన్ని పురస్కరించుకుని గణతంత్ర వేడుకలు జరుపుకుంటున్నామన్నారు.

# బండ పుల్లారెడ్డిని ఘనంగా సన్మానించిన ఎస్‌పి,కలెక్టర్

**గరిడేపల్లి,జనవరి 26 ప్రభాతవార్త**

75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రం సూర్యాపేటలో గరిడేపల్లికి చెందిన స్వాతంత్ర్య సమరయోధులు బండ పుల్లారెడ్డిని జిల్లాఎస్‌పి రాహుల్‌హెగ్డే, జిల్లా కలెక్టర్ వెంకట్రావ్ ఘనంగా స న్మానించారు. నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాటాల్లో పాల్గొన్న పుల్లారెడ్డిని ప్రభుత్వం స్వాతంత్ర్య సమరయోధులుగా గుర్తించింది. బండ పుల్లారెడ్డి 1971 నుంచి మేజర్ గ్రామపంచాయతీ అయిన గరిడేపల్లికి పది సంవత్సరాల పాటు సర్పంచుగా పనిచేశారు. ఆయన సర్పంచుగా పనిచేసిన సమయంలో గరిడేపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గరిడేపల్లి, అబ్బిరెడ్డిగూడెం, సుభాష్‌నగర్, వెంకట్రామపురం, పరెడ్డిగూడెం, గారకుంటతండ, ఎల్‌బినగర్, కోదండరామపురం గ్రామాలున్నాయి. ఇదే సమయంలో అన్ని గ్రామాల్లో సంపూర్ణ



విద్యుధీకరణ జరిగింది. గరిడేపల్లిలో అప్పట్లో జాతీయజెండాలో ఉన్న రంగులతో ఉన్న వీధి దీపాలను ఏర్పాటు చేశారు. రాత్రి సమయంలో వీధి దీపాలు వెలిగిన సమయంలో జాతీయజెండాలోని రంగులు కనిపించేవని గ్రామపెద్దలు ఇప్పటికి చెప్పుకుంటారు. గ్రామాల్లో అప్ప ట్లో చేపట్టిన వీధిరోడ్ల విస్తరణ నేటికి అదేవిధంగా ఉండడం విశేషం. గరిడేపల్లికి కరెంటు వచ్చిన సమయంలో మొ ట్ట మొదటి విద్యుత్ మీటర్ గ్రామపంచాయతీకి ఏర్పాటు 1వ నంబర్ కెటాయించగా, రెండవ విద్యుత్ మీటర్ అప్పుడు సర్పంచుగా ఉన్న బండ పుల్లారెడ్డి ఇంటిలో ఏర్పాటుచేసి దానికి 2వ నంబర్‌ను కెటాయించారు. ఇప్పటికి బండ పుల్లారెడ్డి ఇంటిలో 2వ నంబర్ కెటాయించిన విద్యుత్ మీటర్ కనిపిస్తుంది. స్వాతంత్ర్య సమరయోధులుగా గుర్తించబడిన బండ పుల్లారెడ్డిని గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా ఎస్‌పి, కలెక్టర్ సన్మానించడం పట్ల పలువురు గ్రామపెద్దలు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**కట్టంగూర్, జనవరి 26 ప్రభాతవార్త**

మండలకేంద్రంతోపాటు మండలపరిధిలోని ప్రభుత్వ,ప్రయివేట్ కార్యాలయాల్లో వివిధ సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా తహాశీల్దార్ కార్యాలయంలో తహాశీల్దార్ డొంకెన స్వప్న,స్థానిక పోలీస్‌స్టేషన్‌లో రాజు, ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ పోరెళ్ల సునీత,పిహెచ్‌సిలో వైద్యాధికారి డాక్టర్ బి.శ్వేత, స్థానిక గ్రామపంచాయతీలో సర్పంచి చెనగోని సతీష్, కస్తూరిబాలో ప్రత్యేక అధికారిణి నీలాంబరి,జాతీయ జెండాలను ఎగురేశారు. అదేవిధంగా మండలలోని వివిధ గ్రామపంచాయతీలు,ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో జాతీయ జెండాలను ఎగురవేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య,మాజీ జడ్పీటిసి, ఎంపిటిసి2 మాద యాదగిరి, స్థానిక సర్పంచి చెనగోని సతీష్, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు పాలడుగు హరి కృష్ణ, సూపరింటెండెంట్ చింతమల్ల చలపతి, డిటి సుకన్య,ఎంపిఓ మహ్మద్ అథర్ పర్వేజ్, ఎపిఓ కె.రాంమోహన్,ఎపిఎం చౌగోని వినోద,



గట్టిగొర్ల సత్తయ్య, గద్దపాటి దానయ్య, చెవుగోని సాయిలు, మిట్టపల్లి శివ శంకర్, అయితగోని నర్సింహ, సోమగాని రామకృష్ణ,గోశిక అంజన్ కుమార్, చెరుకు సైదులు, రెడ్డిపల్లి వీరస్వామి,గూనల లింగయ్య, చెరుకు శ్రీను, ఐతగోని సైదులు వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## చదువుకుంటున్న బడికి తన వంతు సహాయం

-వరికుప్పల వెంకటరాములు

**చింతపల్లి, ప్రభాతవార్త :**



చిన్నప్పుడు తాను చదువుకున్న పాఠశాల అభివృద్ధికి తన వంతు సహాయం చేయడం మహాభాగ్యం అని వ్యాపారవేత్త వరికుప్పల వెంకటరాములు అన్నారు. చింతపల్లి మండలం ఘడియ గౌరారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం గణతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం పాఠశాల యాజమాన్యం ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. తాను చదువుకుంటున్న పాఠశాలపై మమకారంతో సుమారు రూ.2లక్షల వ్యయంతో ప్లాంట్‌ను ఏర్పాటు చేసి స్కూల్‌లో విద్యార్థులకు మంచినీటి సౌకర్యాన్ని అందించి రిపబ్లిక్ డే సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించి తన వంతు సహాయ సహాకారాలు అందించడం అభినందనీయమని గ్రామప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉజ్జిని లక్ష్మీసాగర్‌రావు, ఉపసర్పంచ్ ఏదుల ప్రియాంక గిరిబాబు, ఎంపీటీసీ స్వాతిగిరి, ప్రధానోపాధ్యాయులు జంగయ్య, నారిమల యాదగిరి, గునమోని కొండల్, పాఠశాల సిబ్బంది విద్యార్థిని, విద్యార్థులు, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలకు జిల్లా పునస్కారాలు

**కట్టంగూర్, జనవరి 26 ప్రభాతవార్త**



జిల్లా ఉత్తమ అవార్డులకు మండలంలో పనిచేస్తున్న పలువురు అధికారులు, సిబ్బంది ఉత్తమ అవార్డులకు ఎంపికయ్యారు. మండల తహాశీల్దార్‌గా పనిచేస్తున్న డొంకెన స్వప్న ఉత్తమ తహాశీల్దార్‌గా ఎంపికవ్వగా, మండలంలో ఎంపిఓగా, డిఎల్‌పిఓగా పనిచేస్తున్న మహ్మద్ అథర్ ఫర్వేజ్ ఉత్తమ ఎంపిఓగా ఎంపికయ్యారు. అదేవిధంగా కట్టంగూర్ పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న బండారు సతీష్‌గౌడ్ శాంతి భద్రతల పరిరక్షణ, నేరాలను నిరోధించడంలో ఉత్తమ ప్రతిభను కనబర్చి నందుకు జిల్లా అధికారుల చేతులమీదుగా ప్రశంసాపత్రాలను అందుకున్నారు. ఈసందర్భంగా వీరిని పలువురు రెవెన్యూ, ఎంపిడిఓ, పోలీస్ సిబ్బంది ఘనంగా సత్కరించడంతోపాటు అభినందించారు. అదేవిధంగా కానిస్టేబుల్ సతీష్‌ను ఎస్ఐ రాజుతోపాటు పలువురు పోలీస్‌సిబ్బంది అభినందించారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**డిండి, జనవరి 26 ప్రభాతవార్త**

మండలకేంద్రంలో శుక్రవారం గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. పోలీస్‌స్టేషన్ నందు ఎస్సైదేరంగుల సైదులు,తహాశీల్దార్ కార్యాలయంలో తహాశీల్దార్ తిరుపతయ్య,ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ డానియేల్, పంచాయతీ కార్యాలయంలో స్థానిక సర్పంచి మేకల సాయమ్మ కాశన్న, చైతన్య యువజన సంఘం వద్ద అధ్యక్షులు నల్లగంతుల వెంకటయ్య, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల వద్ద ప్రిన్సిపాల్ పద్మ, ఆదర్శ పాఠశాల వద్ద ప్రిన్సిపాల్ కరుణాకర్‌రెడ్డి, ప్రయిమరీ పాఠశాల వద్ద హెడ్మాష్టర్ సత్యనారాయణ, జిల్లా పరిషత్ హైస్కూల్ వద్ద హెడ్మాస్టర్ పెంటా వతి, జూనియర్ కళాశాల వద్ద ప్రిన్సిపాల్ నరసింహ,కస్తూర్బా పాఠశాల యందు ఎస్‌హెచ్‌ఓ లక్ష్మి, వెటర్నరీ హాస్పిటల్ వద్ద డాక్టర్ వెంకటేష్, ఐటిఐ కళాశాల వద్ద ప్రిన్సిపల్ భయ్యా మల్లయ్య జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిండి గ్రామపంచాయతీలో సర్పంచి మేకల సాయమ్మకాశన్న దంపతులను, వార్డు సభ్యులను ఘనంగా సన్మానించారు.



## ఉత్తమ అధికారిగా గరిడేపల్లి ఎంపిడివో వనజ

**గరిడేపల్లి,జనవరి 26 ప్రభాతవార్త**





75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సూర్యాపేల జిల్లా స్థాయిలో ఉత్తమ ఎంపిడివోగా గరిడేపల్లి ఎంపిడివో వనజ ఎంపికయ్యారు. శు క్రవారం జిల్లా కేంద్రమైన సూర్యాపేటలో జిల్లా కలెక్టర్ వెంకట్రావ్ చేతుల మీదుగా ఆమె ఈ అవార్డు తీసుకున్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతు అందరి సహకారంతో మండలాన్ని అభివృద్ధిలోకి తీసుకెళ్తున్నట్లు తెలిపారు. కార్యాలయ సిబ్బంది, ఎంపిపి, మండలంలోని సర్పంచులు, ఎంపిటిసిలు అందించిన సహకారంతో మండలంలో అనేక అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. అందరి సహకారంతో మండలాన్ని మరి ంత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఆమె తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో టైపిస్టుగా పనిచేస్తు న్న జి.వరుణ్‌కుమార్ ఉత్తమ అవార్డు కలెక్టర్ చేతుల మీదుగా అందుకున్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ, టైపిస్టులు ఉత్తమ అవార్డు సాధించడం పట్ల ఎంపిపి పెండెం సుజాతశ్రీనివాస్‌గౌడ్, వైస్ ఎంపిపి గు త్తికొండ ప్రమీలరమణారెడ్డి, కార్యాలయం అధికారులు, సిబ్బందితో పాటు పలువురు మండల అధికారులు,సర్పంచులు, ఎంపిటిసిలు అభినందనలు తెలిపారు.

## అంబేద్కర్ విజ్ఞాన భవన స్థలంలో ......

**గరిడేపల్లి,జనవరి 26, ప్రభాతవార్త**



మండల కేంద్రమైన గరిడేపల్లిలోని అంబేద్కర్ విజ్ఞాన భవన స్థలంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘ నంగా నిర్వహించారు. జైభీం షెడ్యూల్ కులాల అధ్యక్షులు కొత్తపల్లి రవి జాతీయ జెండాను ఎగురవేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు అంతర్జాతీయ సమాజంలో బాధ్యతాయుతమైన సభ్యులుగా దేశంలో పర్యావరణ పరిరక్షణ,స్థిరమైన అభివృద్ధిని ప్రోత్సహించడంలో ముందుండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్‌రెడ్డి, మాజి జడ్‌పిటిసి పెండెం శ్రీనివాస్ గౌడ్, మాజి ఎంపిపి పయిడిమ ర్రి రంగ నాథ్, బండ నర్సిరెడ్డి, పిట్ట బాబు, పిట్ట సైదులు, పెండెం ముత్యాలు, కొప్పుల శ్రీనివాసరెడ్డి, గుండు సైదులు, మేకపోతలు అఖిల్, చామకూరి అనిల్, ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షులు బొజ్జ పవన్, కొత్తపల్లి సాగర్, సురేష్,రవి, నాగార్జున, శ్రీను, వెంకన్న, సైదులు, సతీష్, శేఖర్, పవన్, వెంకటేష్, లాజర్, వెంకన్న, పున్నయ్య, మధు,వేణు, నాగార్జున, ప్రశాంత్, నాగరాజు,లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భారత 75వ రాజ్యాంగ దినోత్సవం

**చండూరు,26జనవరి,ప్రభాతవార్త:**



చండూరు మున్సిపాలిటీ భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో 75వ గణతంత్ర దినోత్సవ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కోమటి వీరేశం, , మున్సిపల్ ప్రధాన కార్యదర్శి పందుల సత్యం గౌడ్, తడకమళ్ల శ్రీధర్, మాజి ఎంపిటిసి రావిరాల శ్రీను, సోమశంకర్, మారగోని స్వామి, బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షులు పేర్ల గణేష్, సింగిల్ విండో డైరెక్టర్ బోడ ఆంజనేయులు, మండల పార్టీ మాజి అధ్యక్షులు చిలుకూరు అశోక్ , దళిత మోర్చా జిల్లా కార్యదర్శి గిరి ఆంజనేయులు, దళిత మోర్చా మున్సిపల్ అధ్యక్షులు ఇరిగి లక్ష్మయ్య, కిసాన్ మోర్చా అధ్యక్షులు సామ రఘుమారెడ్డి, మున్సిపల్ ఉపాధ్యక్షులు కారింగు విజయ్, పులకరం నాగరాజు, మన్యం ప్రవీణ్,దోటి శివ, పున్న నర్సింహ, తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి జిల్లాలో

# ఘనంగా గణతంత్ర వేడుకలు




































## ప్రతి నెల జీతం పేద ప్రజలకు అంకితం..

### -ప్రభుత్వ విప్ అయిలయ్య

ఆలేరు, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆలేరు శాసనసభ్యుడు, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య తన నెల జీతం పేద ప్రజలకు అంకితం అని అన్నారు. 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకుని, శుక్రవారం రోజున స్థానిక పట్టణ కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ఆలేరు నియోజకవర్గ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. నిరుపేద కుటుంబాలకు ఎల్లవేళలా అండగా ఉంటానని పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే పేరుతో పేద విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి జగనాం ఉపేందర్‌రెడ్డి, ఎంపీపీ గంధమాల అశోక్, ఎంపీటీసీ ఆరె ప్రశాంత్, టీపీసీసీ



ఓబీసీ మెంబర్ ఎగ్గిడి శ్రీశైలం, పట్టణ అధ్యక్షుడు ఎండి ఏజాజ్, మండల అధ్యక్షుడు కంద్రాజ్ వెంకటేశ్వర్లు, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ ముదిగొండ శ్రీకాంత్, యూత్ మండల అధ్యక్షుడు ఉట్కూరి సురేష్, కర్రె అజయ్, జుకంటి రమేష్, పర్రె రమేష్, జిల్లా మహిళా అధ్యక్షులు నీలం పద్మ, అధికారులు, తహసిల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, సీఐ సురేందర్‌రెడ్డి, ఎస్సై వెంకటశ్రీను, ఏఎస్ఐ రవికుమార్, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## మందనపల్లి గ్రామ అభివృద్ధి లక్ష్యం

### -సర్పంచ్ కోటగిరి పాండరి

ఆలేరు, ప్రభాతవార్త :

ఆలేరు మండల కేంద్రం మందనపల్లి గ్రామం అభివృద్ధి లక్ష్యమని గ్రామసర్పంచ్ కోటగిరి పాండరి అన్నారు. శుక్రవారం గ్రామంలో ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి రూ.8.5లక్షల సీడీపీ నిధులతో, దాతలు గ్రామ ఎన్ఆర్ఐ ఎల్లిశెట్టి భూమయ్య, రూ.8.5లక్షల బ్యాక్ టూ బ్యాక్ స్వచ్ఛంద సంస్థ రూ.2లక్షలు, తదితరుల సహకారంతో సత్య కృష్ణ మినీ ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవం చేశారు. అనంతరం గ్రామస్తులకు అందరికి భోజన సదుపాయం కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. నిరుపేద కుటుంబాలకు చిన్న పెద్ద శుభకార్యాలకు ఆర్థిక భారం పడకూడదని, ఆలోచనతో మినీ ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేశామని, పార్టీలకు అతీతంగా మినీ ఫంక్షన్ హాల్‌ను సద్వినియోగం



చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ జంపాల సత్యనారాయణ, వార్డు సభ్యులు నోముల భాస్కర్, ఉట్కూరి బాలరాజు, బండి కాలమ్మ, సుంచు సంతోష్, పంగ కిషన్, కడకంచి పద్మ, లక్ష్మి, గ్రామశాఖ అధ్యక్షుడు, సుంచు మహేందర్, రాచకొండ జనార్ధన్, యాకూబ్, దొంకనా శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల పిల్లలకు బాధం మిల్క్ అందజేత

వలిగొండ, ప్రభాతవార్త :

మండలంలోని పులిగిల్ల గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థిని, విద్యార్థులకు చౌటుప్పల్‌లోని అమ్మ, నాన్న అనాథశ్రమం, సేవాభారతి సంస్థ ఆధ్వర్యంలో బాధం మిల్క్ అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సంస్థ వ్యవస్థాపకులు గట్టు శంకర్‌శ్రావణి మాట్లాడుతూ .. చిన్ననాటి నుండి సమాజానికి సేవ చేయాలనే దృక్పథంతో అమ్మ, నాన్న ఆశ్రమాన్ని ఏర్పాటు చేసి వేలమంది అనాధలను దగ్గరకు తీసుకుని వారికి కావాల్సిన ఆశ్రయం కల్పించి అన్ని మౌళిక సదుపాయాలు అందజేస్తూ కాపాడుకుంటూ వస్తున్నారని అన్నారు. ప్రతి ఒక్కరు సేవా కార్యక్రమాలు చేపట్టి నిరుపేదలకు తనకు ఉన్న దాంట్లో ఎంతో కొంత కేటాయించి సేవ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జక్క వెంకటరెడ్డి, ఎంపీటీసీ బందారు



ఎల్లయ్య, హెచ్ఎం మిర్యాల శ్రవన్‌కుమార్, వేముల ఏసయ్య, కొమ్మిడి వెంకటరెడ్డి, వాకిటి రాంరెడ్డి, కోమటిరెడ్డి అనంతరెడ్డి, కళ్లెం సుదర్శన్‌రెడ్డి, పైళ్ల గణపతిరెడ్డి, విరాహత్ అలీ, సింహా, లక్ష్మీశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తా

గుండాల ప్రభాతవార్త:



నేను విద్యా బోధన చేసిన పాఠశాల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈరసరపు యాదగిరి గౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని ఆయన మాట్లాడుతూ.. నేటి యువత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. పాఠశాల విద్యార్థులకు బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్షా ప్యాడ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల ప్రజలకు నియోజకవర్గ ప్రజలకు విద్యార్థులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన క్రీడోత్సవాల్లో పాల్గొన్న విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యుడు ఎండి.షర్ఫుద్దీన్, చింతం ప్రకాష్, ఇమ్మడి దశరథ, ప్రధానోపాధ్యాయుడు గిరి వర్ధన్, అన్నెపర్తి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర వేడుకలు

ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :



మండల కేంద్రంతో పాటు మండలంలోని గ్రామంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యాసంస్థలు ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యాన్ని నేతలు యువకులకు, విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ తండా మంగమ్మశ్రీశైలం, జడ్పీటీసీ కే.నరేందర్‌గుప్త, ఎంపీడీవో నిరంజన్‌వలీ, డిప్యూటీ తహసిల్దార్ శఫివుద్దీన్, ఎస్సై డీ.నాగరాజు, స్థానిక సర్పంచ్ జే.నగేష్, ఎంపీటీసీ యాస కవితా ఇంద్రారెడ్డి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర్య వేడుకలు

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :



65వ గణతంత్ర దినోత్సవంను పురస్కరించుకుని యాద్రాద్రి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద, అంగన్‌వాడీ కేంద్రం, జెండా సర్కిల్ వద్ద నిర్వహించిన గణతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మున్సిపల్ ఛైర్మన్ సుధా హేమేందర్‌గౌడ్ పాల్గొన్నారు. మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి, మువ్వన్నెల జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్, కౌన్సిలర్స్, కో.ఆప్షన్ సభ్యులు, పట్టణ అధ్యక్షుడు, పట్టణ మండల, నాయకులు పాల్గొన్నారు.

## బోరెడ్డి సంతోష్‌రెడ్డిని పరామర్శించిన పలువురు నాయకులు

తుర్కపల్లి, ప్రభాతవార్త :



తుర్కపల్లి మండలం కేంద్రానికి చెందిన మాజీ ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి పీఏ బోరెడ్డి సంతోష్‌రెడ్డి తల్లి బోరెడ్డి సరోజనమ్మ మరణించడంతో శుక్రవారం ఆమె దశదినకర్మ సందర్భంగా ఆమె చిత్రపటానికి పలువురు నాయకులు నివాళులు అర్పించి సంతోష్‌రెడ్డిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి, ముఖ్యమంత్రి చీఫ్ పీఆర్‌వో బోరెడ్డి అయోధ్యరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కొడుదుల నాగేష్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పడాల శ్రీనివాస్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు జిట్ట బాలకృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి మధుసూధన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ బోరెడ్డి రాంరెడ్డి, మాజీ సర్పంచ్ పడాల చంద్రం, ఎంపీటీసీ బోరెడ్డి వనజ హనుమంతరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఏలగల రాజయ్య, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ ధనావత్ శంకర్‌నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్‌రెడ్డి, నాయకులు పడాల శ్రీనివాస్, పడాల శ్రీకాంత్, పెండెం శ్రీనివాస్, ఆరుట్ల అమరేందర్‌రెడ్డి, ఎండీ జహంగీర్, కొక్కొండ లక్ష్మీనారాయణగౌడ్, సింగం వెంకటేశం, బోరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, జర్నలిస్టులు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ముఖ్యమంత్రి చీఫ్ పీఆర్‌వో

తుర్కపల్లి, ప్రభాతవార్త :



తుర్కపల్లి మండలం కేంద్రానికి చెందిన పెండెం నరేందర్ ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబసభ్యులను శుక్రవారం ముఖ్యమంత్రి చీఫ్ పీఆర్‌వో బోరెడ్డి అయోధ్యరెడ్డి పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అదేవిధంగా తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన సుశృత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు, అంబటి చెన్న కిష్టయ్య, మృతుని కుటుంబాన్ని పరామర్శించి 50 కిలోల బియ్యం, కూరగాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బోరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, పెండెం రవి, పెండెం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ అధికార్యాలయంలో ఎగరని జాతీయ జెండా...

## ఆ అధికారికి గణతంత్ర వేడుకలు పట్టవా

త్రిపురారం,26జనవరి,ప్రభాతవార్త:

స్థానిక మండల కేంద్రంలోని వ్యవసాయ అధికారి కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుగలేదు, జాతీయ జెండాను ఆవిష్కరించలేదు. మండల కేంద్రంలో వ్యవసాయ అధికారి కార్యాలయం నిర్వహిస్తున్న భవనంలో సంబందిత వ్యవసాయ అధికారిణి మండల వ్యవసాయ కార్యక్రమాలు కార్యాలయంలో నిర్వహించిన దాఖలాలు లేవని విమర్శలు వస్తున్నాయి. కార్యాలయ కార్యకలాపాలు, ఇత అధికారి ప్రత్యామ్నాయ భవనాలలో నిర్వహించకుండా , ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకుండా, రైతులకు అందుబాటులో లేకుండా , అనధికారికంగా స్థానిక గ్రోమోర్ ఎరువుల షాపులో ఉంటారనే సమాచారంతో పలువురు రైతులు దిక్కు తోచని స్థితిలో ఆమెను కలిసే పరిస్థితిలో లేరని పలువురు పేర్కొంటున్నారు. దీంతో త్రిపురారం, నీలాయిగూడెం, దుగ్గెపల్లి, పెద్ద దేవులపల్లిలోని వ్యవసాయ క్లస్టర్ల పరిధిలోని రైతులు స్థానిక వ్యవసాయ అధికారి కార్యాలయంలో జాతీయ జెండా శుక్రవారం ఆవిష్కరించలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. దీనిపై పలువురు ప్రజా ప్రతినిధులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక ప్రజా ప్రతినిధి భర్త అధికార పార్టీ నాయకులు జెండా ఆవిష్కరణ గురించి ఫోన్లో సంబందిత మండల వ్యవసాయాధికారిని సంప్రదించగా, గణతంత్ర దినోత్సవం సందర్భంగా నాకు జిల్లా స్థాయిలో అవార్డు వచ్చింది, అక్కడికి వెళుతున్నానని చెప్పినట్లు సమాచారం. నిజంగా ఒకవేళ అలా వెళ్లినప్పటికీ తాను ఈ కార్యక్రమాన్ని చేసిగాని, ప్రత్యామ్నాయ ఏర్పాటు చేసిగాని వెళ్లవలసిందని పలువురు పేర్కొంటున్నారు. జాతీయ జెండా , ఆవిష్కరణపై సంబందిత మండల వ్యవసాయ అధికారిని వివరణ కోరేందుకు ఫోన్‌లో ప్రభాతవార్త సంప్రదించగా, ఫోన్ స్విచ్‌ఆఫ్ వస్తోంది.




# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

## ..పలువురిని ఆకర్షించిన చిన్నారుల వేషధారణ

పెన్ పహాడ్,26జనవరి,ప్రభాతవార్త:





75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు మండల కేంద్రంతోపాటు అన్ని గ్రామాలలో ప్రభుత్వ ,ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలలో శుక్రవరం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మందడి మహేందర్‌రెడ్డి, ఎంపిడివో కార్యాలయంలో ఇంచార్జ ఎంపిడివో బాణాల శ్రీనివాస్, స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏఎస్ఐ శ్రీరాములు, వ్యవసాయ కార్యాలయంలో ఏఓ కష్ణ సందీప్, పిఏసిఎస్ కార్యాలయంలో చైర్మన్ వెన్న సీతారాంరెడ్డి, సెర్ఫ్ కార్యాలయంలో ఏపిఎం అజయ్ నాయక్, ఎంఆర్‌సిలో ఎంఈవో నకరికంటి రవి, పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ తూముల శ్వాతా సురేష్‌రావు, గ్రంధాలయంలో గ్రంథాలయ ఇన్చార్జ లైబ్రరియన్ దారా శ్రీనివాస్, ప్రెస్ క్లబ్ కార్యాలయంవద్ద అధ్యక్షులు ఒగునగ సోమన్న, ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ స్రవంతి, వీరితోపటు ఆయా పాఠశాలల్లో ప్రధానోపాద్యాయులు, అంగన్వాడీ సెంటర్లలో అంగన్వాడీ టీచర్లు జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు భారతమాత, తెలంగాణ తల్లి, జవహర్‌లాల్ నెహ్రూ వేషధారణ గావించగా, పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు తూముల సురేష్‌రావు, ఎంపిఓ నరేష్, డిప్యూటి తహసీల్దార్ లాలు, ఆర్ఐలు సుందరి మట్టయ్య ధైద స్వప్న, ఏపివో రవి, ఎంపిటిసి ఊరుకొండ జానకమ్మ, రాధాకృష్ణ, కోఆప్షన్ సభ్యులు షేక్ రఫీ ఆయా పార్టీల నాయకులు తూముల ఇంద్రసేనారావు, లక్ష్మీకాంతారావు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

మఠంపల్లి జనవరి 26 ప్రభాతవార్త



మండలవ్యాప్తంగా గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని వివిధ గ్రామాలలో గ్రామపంచాయతీ కార్యాలయాల్లో, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ఆయా పాఠశాలల ప్రధానోపాద్యాయులు, ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయజెండాను ఎగురవేసి గణతంత్ర దినోత్సవశుభాకాంక్షలు తెలియజేశారు. మండలకేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ మంగ, ఎంపిడివో కార్యాలయంలో ఎంపిడివో జానకిరాములు, మండల విద్యావనరుల కేంద్రంలో ఎంఈఓ శత్రునాయక్, వ్యవసాయ కార్యాలయంలో వ్యవసాయాధికారి, గ్రామపంచాయితీ కార్యాలయంలో సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద మాజీ సర ్పంచ్ ఆదూరి స్రవంతి కిశోర్‌రెడ్డి, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు జాతీయ జెండాను ఎగురవేసి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమాలలో ఎంపిపి ముడావత్ పార్వతి, ఎంపివో ఆంజనేయులు, ఆర్ఐ గిరి ప్రసాద్, ఏపవో ఉమ, ఏపిఎం సౌజన్య, ఎంపిటిసిలు ప్రభుదాస్, నాగిరెడ్డి, సైదమ్మ, పోలీస్ అధికారులు, ప్రజాప్రతినిధలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా సాగర్ సిమెంట్స్ 43వ వార్షికోత్సవం

మఠంపల్లి జనవరి 26 ప్రభాతవార్త

మండలకేంద్రంలోని స్థానిక సాగర్ సిమెంట్ 43వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పరిశ్రమ స్థాపించి 43సంత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పరిశ్రమలో వివిధ సేవా కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పరిశ్రమ పరిధిలోని చుట్టప్కల గ్రామాల కార్మికులకు, పరిశ్రమ ఆవ రణలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. జాతీయ జెండాను ఆవిష్కరించి కేక్ కట్ చేసి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పరిశ్ర మ అదికారి మోహన్‌రెడ్డి మాట్లాడుతూ పరిశ్రమ స్థాపించి నాటి నుండి పరి శ్రమ పరిధిలోని గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు, విద్య, వైద్యానికి ప్రాధా న్యత ఇస్తున్నామని, గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని, సిఎస్ఆర్ నిధులతో పేద విద్యార్థులకు ప్రోత్సహకాలు అందజేసి వారు చదువులో రాణించే విధంగా కృషి చేస్తున్నామన్నారు. పరిశ్రమపరిధిలోని గ్రామాల అభివృద్ధికి నిరంతరం తోడ్పాటుఉంటుందని అన్నారు. పరిశ్రమ ద్వారా ప్రత ్యక్షంగా పరోక్షంగా వేలాది మంది కార్మికులకు జివనోపాధి కల్పిస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార ్యక్రమంలో పరిశ్రమ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఎం.వి.రమణ, మైన్స్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ వి.సుబ్రహ్మణ ్యం, పరిశ్రమ అధికారులు హరిదాసు, ఆనందరెడ్డి, తూడి వెంకటరెడి, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.






# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బహుమతుల ప్రధానం

మోతె,26జనవరి,ప్రభాతవార్త:



గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని హైద్రాబాద్ పబ్లిక్ స్కూల్లో శుక్రవారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షుడు ఇండ్ల ధనమూర్తి విద్యార్థులకు బహుమతులను పంపిణి చేశారు. విద్యార్థులు చేసిన విన్యాసాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ గుండ్లపల్లి నాగేశ్వర్‌రావు, డైరెక్టర్ ఇ.అనిల్, ఉపాద్యాయులు ఎన్ తిరుమల్‌రెడ్డి, బొక్క వీరారెడ్డి, కారింగుల కాశయ్య, ఇండ్ల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ క్షేత్ర పరిశీలన

మోతె,26జనవరి,ప్రభాతవార్త:



శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన కళాశాల రాజేంద్ర నగర్ విద్యార్థులు ఎడ్యుకేషన్ టూర్‌లో భాగంగా శుక్రవారం మండలంలోని మామిళ్లగూడెం గ్రామంలో రవి సీడ్స్ వ్యవసాయ క్షేత్రంలో జామ, కొబ్బరి, నారు పెంపకంను పరిశీలించారు. వందమంది విద్యార్థులు వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలించి మొక్కల పెంపకం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కోర్సు అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రీనివాస్, ఎంటమాలజీ కోర్సు అధ్యాపకురాలు మమత, ఏఈవో శ్రీకాంత్ పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

మోతె,26జనవరి,ప్రభాతవార్త:



మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిద గ్రామాలలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు , పార్టీ కార్యాలయాల ఎదుట శుక్రవారం జాతీయ జెండా ఎగురవేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ప్రకాష్‌రావు గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ముప్పాని ఆశా శ్రీకాంత్‌రెడ్డి, ఎంపిడివో హరిసింగ్ నాయక్, డిప్యూటి తహసీల్దార్ సూరయ్య, సూపరిండెంట్ వెంకటాచారి, ఏఎస్ఐ నికోలస్, ఎపివో మహేష్, ఏపిఎం నరసింహ, ఆర్ఐలు మాల్సూర అలీ, అజయ్, సీనియర్ అసిస్టెంట్ , జూనియర్ అసిస్టెంట్లు, సర్పంచులు, ఎంపిటిసిలు, కార్యదర్శులు, టిఎలు, సిసిలు, విఓఎలు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# తుర్కపల్లి మండలంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**తుర్కపల్లి, ప్రభాతవార్త :**

తుర్కపల్లి మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేశారు. తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ దేశనాయక్, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో మానే ఉమాదేవి, గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పడాల వనిత శ్రీనివాస్, పీఏసీఎస్ కార్యాలయంలో చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, పోలీసు స్టేషన్‌లో ఎస్సై రాఘవేందర్‌గౌడ్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డా.సుధీర్‌రెడ్డి, పశువైద్యశాలలో డా.శ్రీనివాసరావు, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్‌రెడ్డి, బీజేపీ పార్టీ కార్యాలయంలో అధ్యక్షుడు కొక్కొండ లక్ష్మీనారాయణగౌడ్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్‌రెడ్డి, పడాల ముత్యాలు మెమోరియల్ హైస్కూల్‌లో చైర్మన్ పడాల శ్రీనివాస్, విశ్వభారత్ గ్లోబల్ స్కూల్‌లో ప్రిన్సిపల్ సందిల రాజుగౌడ్, రాంపూర్ మోడల్ స్కూల్‌లో ప్రిన్సిపల్ మధు ప్రకాష్, విద్యుత్ సబ్ స్టేషన్‌లో ఏఈ భిక్షపతి, వ్యవసాయ వాఖ కార్యాలయంలో ఏవో దుర్గేశ్వరి, మండలంలోని అన్ని రైతు వేదికల్లో



ఏఈవోలు, ప్రభుత్వ పాఠశాలలో హెచ్‌ఎంలు, అన్ని గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్‌లు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూక్య సుశీల రవీందర్‌నాయక్, వైస్ ఎంపీపీ మహదేవుని శ్రీనివాస్, ఎంపీవో వెంకటేశ్వర్లు, ఎంపీటీసీలు బోరెడ్డి వనజ హనుమంతరెడ్డి, గిద్దె కరుణాకర్, మోహన్‌బాబు, అన్ని గ్రామాల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, నాయకులు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు

# మండల ఉపాధ్యాయులకు వరించిన జిల్లా స్థాయి ప్రశంసాపత్రాలు

**ఆలేరు, ప్రభాతవార్త :**

ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన దూడల వెంకటేష్, రావి హరినాథ్‌రెడ్డిలు 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని, శుక్రవారం యాదాద్రి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వివిధ ఎన్నికల విధులలో ఉత్తమ ప్రతిభ కనపరిచినందుకు గాను ఉత్తమ అధికారులుగా జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే, అదనపు కలెక్టర్‌లు భాస్కరరావు, వీరారెడ్డి, డీసీపీ రాకేష్‌కుమార్, జడ్పీచైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, ప్రభుత్వ విఫ్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి చేతులమీదుగా అవార్డును అందుకున్నారు. ఈ గౌరవం రావడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్యామసుందరి, ఉపాధ్యాయులు శేఖర్,




మంద సోమరాజు, కాజా ఆలీ, సాంబశివ, నవీన్‌కుమార్, స్వర్ణలత, లక్ష్మమ్మ, కవిత, విజయలక్ష్మి, మీరా, రవి, వేణు, మండల ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయ మిత్రులు, అభినందనలు తెలిపారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**ఆలేరు, ప్రభాతవార్త :**

ఆలేరు పురపాలక సంఘంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో 65వ గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహిచంఆరు. తహసిల్దార్ శ్రీనివాస్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మోత్కూపల్లి జ్యోతి ప్రవీణ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. 6వ వార్డు బహదూర్‌పేటలో ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య స్థానిక వార్డు కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. బహదూర్‌పేట కురుమ సంఘం ఆవరణంలో కురుమ సంఘం అధ్యక్షుడు బీదని కొమురయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ ప్రణయ్, సీనియర్ అసిస్టెంట్ కిస్తూ, ఆర్ఐ నరేందర్‌చారీ, ఉపేందర్‌కృష్ణ,



కార్తీక్, సాయితేజ, నాయకులు కుండే సంపత్, సిద్దులు, పల్లె మహేష్, వస్పరి స్వామి, సంపత్‌కుమార్, సరేష్, కుళ్ల వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# వాడవాడలా రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

**వలిగొండ, ప్రభాతవార్త :**




75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా వాడవాడలా ప్రభుత్వ, ప్రైవేటు యువజన సంఘాలు, కులసంఘాల, వివిధ పార్టీల ఆధ్వర్యంలో జాతీయ పతాకం (మువ్వన్నెల జెండా) రెపరెపలాడింది. తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో లెంకల గీతారెడ్డి, పోలీసు స్టేషన్‌లో ఎస్సై పెండాల ప్రభాకర్, వివిధ శాఖల కార్యాలయాలలో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం యువత జాతీయ జెండాలు చేతబూని బైక్‌లపై ర్యాలీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆయా సంఘాల అధ్యక్షులు, సభ్యులు, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ జెండాను ఆవిష్కరించిన డీసీసీబీ చైర్మన్ గొంగిడి

**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :**



నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు వైస్ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంకు వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన శుభదినం సందర్భంగా జనవరి 26 గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం వంగపల్లిలోని జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ జెండాకు గౌరవ వందనం చేసి గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా మహేందర్‌రెడ్డి ప్రజలందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వంగపల్లి పాలకవర్గ సభ్యులు, సిబ్బంది, వంగపల్లి గ్రామస్తులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## యాద్రాద్రి భువనగిరి వార్త

# హౌజ్ అఫ్ ప్రేయర్ చర్చి నూతన మందిర ప్రతిష్ట

**కేశవనగర్(మిర్యాలగూడరూరల్),జనవరి 26 ప్రభాతవార్త**



మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం గ్రామపంచాయతీలోని కేశవనగర్‌కాలనీలో శుక్రవారం హౌజ్‌అఫ్ ప్రేయర్ చర్చి నూతన మందిర ప్రతిష్ట కార్యక్రమాన్ని ప్రారంభించారు. అదే విధంగా చర్చి 8వ వార్షికోత్సవం సందర్భంగా రెండు రోజుల పాటు ఉజ్జీవ సభలను పాస్టర్ వి.ఐజక్ అధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వేడుకల్లో హౌజ్‌అఫ్ ప్రేయర్ చర్చి హైద్రాబాద్ కమిటి ప్రెసిడెంట్ సిఎస్‌మూర్తి, సత్తెనపల్లి, నల్లగొండ, హైద్రాబాద్ చర్చిల ఫాస్టర్లు కె.సత్యం, పిఆర్ డేవిడ్, కె.మధుసూదన్‌రావులతో పాటు వివిధ ప్రాంతాల్లో క్రీస్తు సేవలో ఉన్న ఫాస్టర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బారెడ్డి అశోక్‌రెడ్డి, వార్డు సభ్యులు చిన్నం రమేష్‌బాబు, బిఆర్ఎస్ నాయకులు అకుమర్తి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు ఎమ్మెల్యే మొదటి నెల జీతంతో పేద విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ

**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :**



ఆలేరు శాససభ్యుడు, ప్రభుత్వ విఫ్ అయిన బీర్ల ఎమ్మెల్యే మొదటి నెల జీతంతో ఆలేరు నియోజకవర్గంలోని ఊర్లలో ఉన్న హై స్కూల్ విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు గణతంత్ర్య దినోత్సవం సందర్భంగా పంచడం జరిగింది. అందులో భాగంగా మల్లాపురం గ్రామ విద్యార్థులకు కూడా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజల తరుపున, కాంగ్రెస్ పార్టీ నాయకుల తరుపున ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఆలేరు నియోజకవర్గంలోని పేద ప్రజలకు మరెన్నో సేవలు చేయాలని కోరుకుంటున్నానని ఓబీసీ చైర్మన్ యాదగిరిగుట్ట శిఖ అరవింద్ గౌడ్ పేర్కొన్నారు.

# బస్టాండు పక్క నుండి రోడ్డును వదిలి ప్రహారీ గోడ నిర్మించుకోవాలి

**తుర్కపల్లి, ప్రభాతవార్త :**

బస్టాండ్ పక్క నుండి రోడ్డును వదిలి ప్రహరీ గోడ నిర్మించుకోవాలని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫ్ ఐలయ్య కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. శుక్రవారం గ్రామస్తులు బస్టాండ్ నుండి గ్రామంలోకి వెళ్ళే రోడ్డు లేకుండా బస్టాండ్ చుట్టూ ప్రహారీ నిర్మించుకోవాలని, ఇట్టి విషయాన్ని ఆర్ఎంతో మాట్లాడుతానని కాంట్రాక్టర్‌కు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి మధుసూదన్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు ఏలగల రాజయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హుజూర్‌నగర్‌లో ఘనంగా గణతంత్ర వేడుకలు

**హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 26 ప్రభాతవార్త**

హుజూర్‌నగర్ పట్టణం, మండలంలోని అన్ని గ్రామాలలోని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి జాతీయజెండాను ఆవిష్కరించారు. అదేవిధంగా తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ నాగార్జున్‌రెడి ్డ, మున్సిపాల్టీ కార్యాలయంలో మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరెడ్డి, స్థానిక న్యాయస్థానంలో సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యాంకుమార్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి గూడెపు శ్రీనివాస్, ప్రభుత్వ బాలుర ఉన్నతపాఠశాలలో మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి, పిఏసిఎస్ కార్యాలయంలో పిఏసిఎస్ చైర్మన్ యరగాని శ్రీనివాస్‌గౌడ్‌లు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్య క్రమాలలో ఎంపిడివో లావణ్య, కౌన్సిలర్లు కోతి సంపత్‌రెడ్డి, యరగాని గురవయ్య, ఒరుగంటి నాగేశ్వరరావు, కస్తాల శ్రావణ్, కుంట ఉపేంద్ర సైదులు, అమరబోయిన సతీష్, సౌజన్య, గాయత్రి భాస్కర్, జక్కుల వీరయ్య, నాయకులు ఎస్.కె.మన్సూర్‌అలీ, రోషపతి, అయిల వెంకన్న, ము శం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.






## కార్యకర్తలకు ఎల్లప్పుడు అండగా ఉంటా

**హుజూర్‌నగర్‌రూరల్ జనవరి 26 ప్రభాతవార్త**

హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని బిఆర్‌ఎస్ కార్యకర్తలకు ఎల్లపుడు అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ బిఆర్‌ఎస్ పార్టీ ఇంఛార్జ్ శానంపూడి సైదిరెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆయన జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ గడిచిన 10 సంవత్సరాలలో బడుగు, బలహీనవర్గాల, రైతుల సంక్షేమానికి బిఆర్‌ఎస్ పార్టీ అనేక సంక్షేమపథకాలు ప్రవేశపెట్టి అమలు చే సిందన్నారు. సాగర్ ఆయకట్టు పరిధిలో పంటపొలాలు ఎండిపోతున్నాయని వెంటనే రైతులకు నీరందివ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి కొప్పుల సైదిరెడ్డి, జక్కుల నాగేశ్వరరావు, చిట్యాల అమర్‌నాథ్‌రెడి ్డ, కడియం వెంకటరెడ్డి, బెల్లంకొండ అమర్, నర్సింగ్ వెంకటేశ ్వర్లు, నర్సింహారావు, వెంకటేశ్వర్లు,వెవుల కవిత, దొంతిరెడ్డి పద్మ, చంద్రమౌళి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పలు పార్టీ కార్యాలయాల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 26 ప్రభాతవార్త**

హుజూర్‌నగర్ పట్టణంలోని ఇందిరాభవన్‌లో 75వ గణతంత్ర దినోత్సవాన్ని పట్టణ కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్ జాతీయజెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అరుణ్‌కుమార్‌దేశ్‌ముఖ్, సాముల శివారెడ్డి, ఎండి.అజీజ్‌పాషా, గొట్టె రామయ్య, సుంకరి శివరాయాదవ్, కస్తాల శ్రావణ్‌కుమార్, జక్కుల మల్లయ ్య, దేవిశెట్టి రామ్మూర్తి, పాశం రామరాజు, జింజిరాల సైదులు, కోలపూడి యోహాన్, లచ్చిమళ్ల నాగేశ్వరరావు, నందిగామ శ్రీను, పోతుల జ్ఞానయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.బిజెపి కార్యాల యంలో...హుజూర్‌నగర్ పట్టణంలోని భారతీయ జనతాపార్టీ కార్యాల యంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు బొబ్బా భాగ్యరెడ్డి ఆదేశాను సారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ బిజెపిపార్టీ అధ్యక్షులు ఇంటి రవి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి గుండెబోయిన వీరబాబు, ధేనుమకొండ రామరాజు, గుండా గోపి, కొల్లోజు నాగేం ద్రాచారి, నరేష్, రామకృష్ణ, మట్టయ ్య తదితరులు పాల్గొన్నారు.



# సాహిత్యం, విద్యారంగంలో విఠలాచార్యకు పద్మశ్రీ అవార్డు

**రామన్నపేట, జనవరి26 ప్రభాతవార్త**

దేశంలో అత్యున్నత పురస్కారమైన పద్మశ్రీ అవార్డుకు రామన్నపేట మండలం వెల్లంకి గ్రామానికి చెందిన కూరెళ్ళ విఠలాచార్య ఎంపికయ్యారు. తన ఇంటినే గ్రంథాలయంగా మార్చి ఎందరికో విజ్ఞానాన్ని ప్రసాదించిన కవి, రచయిత కూరెళ్ళ విఠలాచార్య. పోస్టల్ శాఖలో ఓ చిన్న ఉద్యోగంలో చేరిన కూరెళ్ళ, అనంతరం అధ్యాపక రంగంలోకి ప్రవేశించి సుమారు 35సంవత్సరాల పాటు ఉపాధ్యాయుడిగా, జూనియర్, డిగ్రీ కళాశాలల్లో తెలుగు ఉపన్యాసకులుగా పనిచేశారు. విఠలాచార్య చదువుకునే రోజుల్లోనే రచనలపై ఆసక్తిని కనబరిచేవారు. గొలుసుకట్టు నవలలు, స్వాతంత్రోద్యమం-ఆంధ్రప్రదేశ్‌లో దాని స్వరూపం, విఠలేశ్వర శతకం, కవితాచందనం, మాపూరి వెలుగు, శిల్పాచార్యులు, చైతన్య కళాస్రవంతి,



అక్షర కళాభారతి, స్పందన, స్ఫూర్తి, ప్రజాభారతి లాంటి పలు సాహితీసంస్థలను ఏర్పాటు చేశారు. ఇదే కాకుండా అక్షరాస్యతా ఉద్యమానికి ఊపిరిపోస్తూ రాత్రి సమయాల్లో వయోజనులకు చదువును బోధించేవారు. తాను సమకూర్చుకున్న వేల పుస్తకాలతో గ్రంథాలయం ఏర్పాటు చేసి దానికి కూరెళ్ళ గ్రంథాలయంగా మార్చారు. తనకు ఉన్న 6ఎకరాల భూమిని పేద ప్రజల ఇళ్ళకోస ం ప్రభుత్వానికి అందజేసి తన తల్లి స్మారకార్థం లక్ష్మీనగర్‌గా నామకరణం చేశారు. కూరెళ్ళ విశిష్టతను గుర్తించిన ప్రధాని నరేంద్రమోదీ ఇటీవల మన్‌కీ బాత్‌లో విఠలాచార్యను ప్రశంసించారు.

## ఘనంగా శాకాంబరిదేవి ఉత్సవాలు

**హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 26 ప్రభాతవార్త**

హుజూర్‌నగర్ పట్టణంలోని శ్రీకన కదుర్గ అమ్మవారి దేవాలయంలో పుష్యశుద్ధ పౌర్ణమి సందర్భాన్ని పురస్కరించుకొని రెండురోజులపాటు జరిగే ఉత్సవాల్లో భాగంగాశుక్రవారం అమ్మవారిని కూరగాయలు, పండ్లతో ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయ ప్రధాన అర్చకులు నరగిరినాధుని రంగభట్టరాచార్యులు ఆధ్వర్యంలో అమ్మవారికి విశేష పూజా కార్యక్ర మాలు నిర్వహించారు. శ్రీఅన ్నమయ ్య భజన మండలివారు భక్తి భజన కీర్తనలతో, కోలాటాలతో గుడిసేవ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని హుజూర్‌నగర్ సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యాంకుమార్ లావణ్య దంపతులచేతుల మీదుగా ప్రా రంభించారు. ఈ కార్యక్రమంలో బాచిమంచి వెంకటేశ్వర్లు అనంతలక్ష్మి, కౌన్సిలర్ గుండా ఫణికుమారి, చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, ఆకులరాము, కుక్కడపు బాలకృష్ణ, శ్రీనివాసరెడ్డి, లక్ష్మణ్‌రెడ్డి, చంద్రశేఖర్, అరవిందరెడ్డి, రమేష్, అశోక్, శేషగిరి, కిరణ్, వెంకటేశ్వర్లు, భక్తులు పాల్గొన్నారు.



## తుంగతుర్తిలో ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**తుంగతుర్తి, జనవరి 26 ప్రభాతవార్త:**



మండల కేంద్రంలో 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను శుక్రవారం సివిల్ జడ్జీ ప్రశాంతి, తహసీల్దార్ యాదగిరిరెడ్డి, ఎంపీడీవో భీమ్‌సింగ్ నాయక్, సొసైటీ అధ్యక్షులు గుడిపాటి సైదులు, మార్కెట్ చైర్మన్, పార్టీ కార్యాలయాలు, మండల వ్యవసాయ అధికారి ఏడీఏ, ఎంఈవో, ఏపీఎం, ఏపీవో, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, గురుకులాలు, ప్రభుత్వ అధికారులు జాతీయ జెండాను ఎగరవేయడం జరిగింది. వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిరా ్మత డాక్టర్. బీఆర్.అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు.నాయకులు బీఆర్ఎస్ నాయకులు గుండగాని రాములు , మండల పార్టీ అధ్యక్షుడు సీతయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకుల పెద్దబోయిన సత్యనారాయణ అజయ్, రాజు రాములు, ప్రజలు, రాంబాబు, నరేష్, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**రామన్నపేట, జనవరి26 ప్రభాతవార్త**



75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రిన్స్‌పల్ జూనియర్ సివిల్ కోర్టులో జడ్జి ఎ.ప్రదీప్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.చందనలు జాతీయ జెండాను ఎగురవేసారు. అనంతరం జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. రాజ్యాంగం ఇచ్చిన పీఠికలో పొందుపర్చిన ప్రాదేశిక సూత్రాలను ప్రతీ ఒక్కరూ పాటించాలని, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని సూచించారు. స్థానిక తహసీల్దారు కార్యాలయం ఎదుట తహసీల్దారు లాల్‌బహదూర్, ఎం.పి.డి.వో కార్యాలయం ఎదుట ఎం.పి.డి.వో జలేందర్‌రెడ్డి, ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట సూపరిండెంట్ జి.వీరన్న, సుభాష్ సెంటర్లో నాయకులు నకిరెకంటి మొగులయ్యలు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

## ఉత్తమ సేవలందించిన తహసిల్దార్ నాగార్జున్‌రెడ్డికి ప్రశంసాపత్రం

**హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 26 ప్రభాతవార్త**



75వ గణతంత్ర దినోత్సవాల్లో భాగంగా ప్రజలకు ఉత్తమ సేవలందించిన హుజూర్‌నగర్ తహసిల్దార్ నాగార్జున్‌రెడ్డి ప్రశంసాపత్రం అందుకున్నారు. శుక్రవారం సూర్యాపేటలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంకటరావు చేతుల మీదుగా తహసిల్దార్ నాగార్జు న్‌రెడ్డి ఉత్తమ సేవలకుగానుప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. ఈ సందర ్భంగా ఆయనకు పలువురు అధికారులు, మండల ప్రజలు అభినందనలు తెలిపారు.

# పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**తుంగతుర్తి, జనవరి 26 ప్రభాతవార్త:**

విశ్రాంతి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తాను శాయశక్తుల కృషి చేస్తానని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని విశ్రాంతి ఉద్యోగుల భవనంలో పెన్షనర్ల సంఘం మండల అధ్యక్షులు పాలవరపవు సంతోష్ అధ్యక్షతన జరిగిన పెన్షనర్ల పితామహుడు స్వర్గీయ డిఎస్ సకార నూతన విగ్రహాన్ని ఆవిష్కరించి ఎమ్మెల్యే మందుల సామేల్ మాట్లాడారు. అనంతరం పలువురు ఉద్యోగుస్తులను ఎమ్మెల్యే సన్మానించి, తిరిగి విశ్రాంతి ఉద్యోగులు శాలువా మెమెంటోతో ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. తుంగతుర్తి మండలంలో విశ్రాంతి ఉద్యోగుల కోరిక మేరకు స్థానికులైన సంకినేని కృష్ణారావు, వెంకటేశ్వర్‌రావు, రవీందర్‌రావుల సమిష్టి సహకారంతో రూ.25లక్షలు వెచ్చించి నూతన భవనం అందుబాటులోకి తేవడం మనందరి అదృష్టమని ఎమ్మెల్యే అన్నారు. రిటైర్డ్ ఉద్యోగస్తుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకవెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ ప్రాంత రిటైర్డ్ ఉద్యోగస్తులు, యువత కాంగ్రెస్ పార్టీ నాయకులు తనను ఆదరించారని ఏనాటికి మరువలేనన్నారు. తనను 52వేల మెజార్టీతో గెలిపించారని గుర్తు చేశారు. విశ్రాంతి ఉద్యోగులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. త్వరలోనే పంచాయతీరాజ్ శాఖమంత్రి సీతక్కను కలిసి గ్రామపంచాయతీ వర్కర్ల సమస్యలు పరిష్కరించుటకు కృషి చేస్తానని అన్నారు.



ఈ కార్యక్రమంలో విశ్రాంతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు సుదర్శన్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ సంకినేని స్వరూపరవీందర్‌రావు, జిల్లా నాయకులు ఓరుగంటి సత్యనారాయణ, రవీందర్‌రెడ్డి, పుల్లయ్య, యాదగిరిగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, ఆకారపు రాములు, తాటి విజయమ్మ, కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరుమల ప్రగడ కిషన్‌రావు, మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, విశ్రాంతి ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవం

### - కన్నులపండువగా విద్యార్థుల ర్యాలీలు

**మేళ్లచెరువు జనవరి 26 ప్రభాతవార్త**

మండలంలోని అన్ని గ్రామాలలో శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవం జెండా పండుగ వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. వేలాది మంది విద్యార్థులతో నినాదములతో పుర వీధుల్లో ర్యాలీలు కనున్నల పండువగా జరిగాయి. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడివో మహ్మద్ ఇసాక్‌హుస్సేన్, తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ పోలేని జ్యోతి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ సురేష్ యాదవ్, మండల వ్యవసాయ కార్యాలయ కార్యాలయంలో పెద్ది శ్రీనివాస్‌గౌడ్, సంఘబంధంస్త్రీ శిశు సంక్షేమశాఖలో ఏపిఎం శ్రీనివాస్, మండల విద్యాకార్యాలయంలో ఎంఈవో భూక్యా సైదానాయక్, విద్యుత్ సబ్‌స్టేషన్‌లో రాచమల్ల వెంకటేశ్వరరెడ్డి, గ్రామపంచాయితీలో ఎంపివో కందుల వీరయ్య, గ్రంథాలయంలో కంచర్ల శ్రీధర్‌రెడ్డి, సహకారసంఘంలో గుమ్మిత వెంకటరెడ్డి, హాస్టల్‌లో భాస్కర్, కస్తూరిబాలో హరిత, ట్రైబల్ వెల్ఫేర్‌స్కూల్‌లో మురళి, జడ్‌పి ఉన్నతపాఠశాలలో పొనగండ్ల నారపరెడ్డి, ప్రాథమికోన్నత పాఠశాలలో కంచుగంటి వెంకమ్మ, ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో డాక్టర్ వేణుగోపాల్, వెంకటరామాపురం జిపిలో ఆకాశపు పవన్‌కుమార్, ఎర్రగట్టుతండా జిపిలో లావుడ్య రవీంద్రనాయక్, వేపలమాదారం జిపిలో పందిళ్లపల్లి గురవారెడ్డి, వెల్లటూరు జిపిలో ఏపివో శైలజ, కందిబండ జిపిలో షేక్ రషీద్, నల్లబండగూడెం జిపిలో షేక్ నాగుల్‌మీరా, రేవూరు జిపిలో కాంపాటి వెంకటేశ్వర్లు, రామాపురం జిపిలో నూనావత్ శ్రీనివాస్, యతి రాజపురంతండా జిపిలో దీప్తి, మంగలికుంటతండ జిపిలో బండి రామకృష్ణ, రామాంజనేయతండా జిపిలో చక్కెర రాజశేఖర్‌రెడ్డి, కప్పలకుంటతండ జిపిలో కొత్త ఉపేందర్, హేమ్లతండా జిపిలో కామిశెట్టి నాగేంద్రబాబు, శాంతి ఉన్నత పాఠశాలలో ముడెం వీరారెడ్డి, శాంతి ప్రాథమికలో ఓరుగంటి నర్సింహారావు, ఐడియల్‌లో సవ ఖద్రాల రవణకుమార్, నవభారత్‌లో మునగాల పాపిరెడ్డి, కృషిలో రమేష్, కృష్ణవేణిలో ఓబుల్‌రెడ్డి, అభ్యాస్‌లో శ్రీనివాసరెడ్డి, జాతీయ నాయకుల విగ్రహాల వద్ద పందిళ్లపల్లి శంకరరెడ్డి, బుస్సా లక్ష్మిశ్రీనివాసరావు, చినపంగు పద్మ, చినపంగు బుచ్చయ్య జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాలలో ఎంపిపి కొట్టె పద్మ సైదేశ్వరరావు, జడ్‌పిటిసి చాగంరెడ్డి పద్మగోవిందరెడ్డి, వైస్ ఎంపిపి గాయం గోపిరెడ్డి, అన్ని గ్రామాల సర్పంచ్‌లు, పాల్గొన్నారు.



## ఘనంగా గణతంత్ర వేడుకలు

**నేరేడుచర్లటౌన్ జనవరి 26 ప్రభాతవార్త**

నేరేడుచర్ల పట్టణం, మండలంలోని అన్ని గ్రామాలలో ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో 75వ గణతంత్ర వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ సురగి సైదులు, మండల పరిషత్ కార్యాలయంలో, ఉపాధి హామీ కార్యాలయంలో ఎంపిడివో శంకరయ్య పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ పి.పరమేష్, విద్యుత్ కార్యాలయంలో ఏఈ పందిరి శ్రీనివాస్, వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో ఏఓ జావిద్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ రుద్రంగి రవి, శ్రీవాణి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో డైరెక్టర్ కొణతంసీతారాంరెడ్డి, ప్రగతి విద్యాలయంలో ప్రిన్సిపల్ కొప్పుల భాస్కర్‌రెడ్డి, అంజలి స్కూల్‌లో ప్రిన్సిపాల్ అలక సైదిరెడ్డి, పినాకిల్ పాఠశాలలో ప్రిన్సిపాల్ షేక్ మదార్, ఈ కార్యక్రమాలలో ఎంపిపి లకుమళ్ల జ్యోతిభిక్షం, జడ్‌పిటిసి రాపోలు నర్సయ్య, మార్కెట్ చైర్మన్ నాగండ్ల



శ్రీధర్, డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, ఏపివో శేఖర్, ఎంపివో విజయలక్ష్మి, డిప్యూటి తహసిల్దార్ స్రవంతి, మండల, పట్టణ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు కొణతం చినవెంకటరెడ్డి, నూకల సందీప్‌రెడ్డి, సిపిఎం జిల్లాకమిటి సభ్యుడు పారేపల్లి శేఖర్‌రావు, సిపిఐ జిల్లా కమిటిసభ్యుడు ధూళిపాల ధనుంజయనాయుడు, పట్టణ బిజెపి అధ్యక్షుడు సంకలమద్ది సత్యనారాయణరెడ్డి, పట్టణ టిడిపి అధ్యక్షుడు పొనుగోటి జంగారావు, మాజీ మున్సిపల్ చైర్మన్ చందమల్ల జయబాబు, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ వల్లంశెట్ల రమేష్‌బాబు, మాజీ సర్పంచ్ కొణతం సత్యనారాయణరెడ్డిలతోపాటు పలు గ్రామాలలో సర్పంచ్‌లు, గ్రామ కార్యదర్శులు, పలు పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు, పురప్రముఖులు పాల్గొన్నారు.




## ధూపదీప నైవేద్య అర్చకసంఘం రాష్ట్ర అధ్యక్షునిగా అన్నంబొట్ల

**నేరేడుచర్లటౌన్ జనవరి 26 ప్రభాతవార్త**



ధూపదీప నైవేద్య అర్చకసంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నేరడుచర్ల మండలం దిర్శించర్లకు చెందిన అన్నంబొట్ల ఫణికుమార్‌శర్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. హైద్రాబాద్ కాచిగూడ తుల్జాభవన్ ధర్మశాలలో నిర్వహించిన ధూపదీప నైవేద్య అర్చకసంఘం రాష్ట్రస్థాయి సమావేశంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దౌలతాబాద్‌వాసుదేవశర్మ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఫణికుమార్‌శర్మ మాట్లాడుతూ నిరంతరం అర్చకుల సమస్యలపరిష్కారానికి కృషి చేస్తూ అర్చకసంఘంపటిష్టతకు తన వంతు తోడ్పాటునందిస్తానని తెలిపారు. తన నియామకానికి కృషి చేసిన అర్చక సంఘ పెద్దలకు, అర్చకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## జిల్లా ఉత్తమ అవార్డు గ్రహీతలకు ప్రముఖుల శుభాకాంక్షలు

**కొండమల్లేపల్లి 26 ప్రభాతవార్త**



75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం జిల్లాలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన కొండమల్లేపల్లి మండల తహసీల్దార్ దివ్యరెడ్డి విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ అందరి మన్ననలు పొంది ఎన్నికల సమయంలో పోస్టల్ బ్యాలెట్ ఇన్‌చార్జిగా ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు గాను 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి, ఎస్పీ చందన దీప్తిల చేతుల మీదుగా జిల్లా ఉత్తమ తహసీల్దార్ అవార్డును స్వీకరించారు. క్రైమ్ విభాగంలో జి.భాస్కర్ కొండమల్లేపల్లి పిఎస్ శాంతి భద్రతల పరిరక్షణ మరియు నేరములను నిరోధించుటలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి, ఎస్పీ చందన దీప్తిల చేతుల మీదుగా జిల్లా ఉత్తమ ప్రశంస పత్రం బహుకరించారు. విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసి జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ ప్రశంసలు పొందిన తహసీల్దార్ దివ్యరెడ్డికి, కానిస్టేబుల్ జి.భాస్కర్‌లకు కొండమల్లేపల్లి ఎస్‌ఐ వీరబాబు, డిప్యూటీ తహసీల్దార్ ప్రశాంత్, ఆర్‌ఐ శ్రీనివాస్‌రెడ్డి, పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

**కొండమల్లేపల్లి 26 ప్రభాతవార్త**

మండల పరిధిలో శుక్రవారం దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలునాయక్ కోటి ఇరవై మూడు లక్షల రూపాయలతో పలు అభివృద్ధి పనులు చేపట్టారు. అందులో భాగంగా వడ్య తండాలో రూ.10 లక్షలతో కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి శంకుస్థాపన, గాజీనగర్‌లో 20 లక్షలతో పల్లె దవాఖానా భవన నిర్మాణం మరియు మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా 8.30 వేల రూపాయలతో మౌలిక వసతుల కల్పన కొండమల్లేపల్లి పట్టణంలో నల్లగొండ రోడ్డులో 5 లక్షల రూపాయలతో సిసి రోడ్డు నిర్మాణం ఏర్పాటు, బైపాస్ రోడ్డులో 15 క్షల రూపాయలతో ఈద్గాకు ప్రహారీగోడ నిర్మాణం కొరకు శంకుస్థాపన చేశారు. మైనారిటీ నాయకుల కోరిక మేరకు నిధులు మంజూరు చేసి రెండు గదులతో భవనం ఏర్పాటు చేస్తానని తెలిపారు. చింతకుంట్ల గ్రామంలో 20 లక్షల రూపాయలతో పల్లె దవాఖానా భవన నిర్మాణం కొరకు శంకుస్థాపన, కొర్రోని తండాలో 20 లక్షల రూపాయలతో నూతన గ్రామపంచాయతీ భవన



నిర్మాణం కొరకు శంకుస్థాపన, గుర్రపు తండాలో 5 లక్షలతో బస్ షెడ్డు నిర్మాణం కొరకు శంకుస్థాపన, చెన్నారం గ్రామంలో 20 లక్షలతో పల్లె దవాఖానా భవన నిర్మాణం కొరకు శంకుస్థాపనలు చేశారు. కొలుముంతల్‌పహాడ్ గ్రామంలో కుట్టుమిషన్ నేర్చుకున్న మహిళలకు సర్టిఫికెట్లు అందజేశారు. అలాగే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను తప్పకుండా అమలు చేస్తుందని అందులో భాగంగా మహిళలకు బస్సు ఫ్రీ పథకం ప్రవేశపెట్టామని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పిన విధంగా మిగిలిన పథకాలు 100 రోజుల్లో అమలు చేస్తామని ఎవరు ఎటువంటి అపోహలు నమ్మవద్దని కోరారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇళ్లు లేని వారికి ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చినట్లుగా ఇప్పుడు కూడా ఇందిరమ్మ ఇండ్లు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బాలరాజురెడ్డి, ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి, పిఏసిఎస్ చైర్మెన్ దూదిపాల వేణుధర్‌రెడ్డి, వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, కో ఆప్షన్ సభ్యులు, నల్లగొండ పార్లమెంట్ కో ఆర్డినేటర్ సిరాజ్‌ఖాన్, ఎంపిటిసిలు రాణి రాజునాయక్, జగన్‌నాయక్, లక్కిదాస్ నాయక్, సర్పంచ్‌లు శ్రీనివాస్‌గౌడ్, రవినాయక్, రుద్రమ్మ శ్రీనివాస్, ఉప సర్పంచ్‌లు గంధం సురేష్, యేకుల సురేష్, మంగ్యానాయక్, పిఆర్ డిప్యూటి డిఈఈ జీవన్‌సింగ్, ఏఈ ధర్మేంద్ర, ఎలక్ట్రికల్ ఏఈ దేవోజి నాయక్, ఆర్‌ఐ శ్రీనివాస్‌రెడ్డి, నజీర్ మౌలానా, సలాం హైమద్, ఖైసర్, గుమ్మడవల్లి మాజీ ఉప సర్పంచ్ జహంగీర్, జమాల్ పాష, ఫయాజ్, ముజీబ్, ఖాదర్ పాష, వేమన్‌రెడ్డి, జగదీష్, లింగయ్య, ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

# డాన్‌బోస్కో కళాశాలలో ఘనంగా గణతంత్ర వేడుకలు



**చండూరు రూరల్,26జనవరి,ప్రభాతవార్త:**

చండూరు మున్సిపాలిటీలో గల డాన్‌బోస్కో జూనియర్ కళాశాలలో శుక్రవారం ఘనంగా గణతంత్ర వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు చండూరు మున్సిపాలిటీలోని 4వ వార్డు కౌన్సిలర్ అన్నెపర్తి శేఖర్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండా ఎగురవేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణతంత్ర రాజ్యంగా మన దేశం దేశ పౌరులకు స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సౌభ్రాతృత్వం ప్రజలకు అందించిందని ,మేధావులు సూచించిన మంచి మార్గంలో మనం నడుచుకోవాలని,తానుకూడా డాన్ బోస్కో కళాశాలలో విద్యను అభ్యసించానని, అదే కాళాశాలకు ముఖ్య అతిథిగా రావడం గొప్ప అదృష్టం అన్నారు. కాళాశాలలో విద్యతోపాటు వినయం,క్రమశిక్షణ నేర్పుతుందని ,దీని ద్వారా జీవితంలో గొప్ప విలువలు నేర్చుకోగలుగుతామని తెలుపుతూ అందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ రిపబ్లిక్ డే దేశానికి నిజమైన స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను ప్రసాదించిందని, విద్యార్థులు రాజ్యాంగ విలువలను అర్థం చేసుకొని జీవితంతలో ఉన్నత పౌరులుగా ఎదగాలని కోరారు. అనంతరం విద్యార్థులు సంస్కృతి కార్యక్రమాలు ప్రదర్శించారు. అదేవిదంగా విద్యార్థులకు స్పోర్ట్స్ డే నిర్వహించి వివిదరకాల స్పోర్ట్స్ ,గేమ్స్ నిర్వహించి , గెలుపొందినవారికి బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు , విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**నార్కట్‌పల్లి, జనవరి 26 ప్రభాతవార్త**



75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత డా॥బి.ఆర్.అంబేద్కర్ నేతృత్వంలోని రాజ్యాంగం స్టీరింగ్ కమిటీ బలమైన రాజ్యాంగాన్ని రచించి సుస్థిరమైన పాలనను అందించడానికి అమలులోకి తెచ్చిన రోజుగా ఈ రోజును జరుపుకుంటామని ఎంపిడిఓ యాదగిరి , మండల తహశిల్దార్ పద్మ అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో , తహశిల్దార్ కార్యాలయాల్లో గణతంత్ర దినోత్సవం సందర్భంగా త్రివర్ణ పతాకాన్ని రెపరెపలాడించి మాట్లాడారు.రాజ్యాంగంలోని హక్కులతో పాటు బాధ్యతలను కూడా ప్రతీ ఒక్కరూ గుర్తించి వాటికి తగినట్లుగా ప్రతి పౌరుడు నడుచుకోవాలని వారు అన్నారు.కార్యక్రమంలో ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి,వైస్ ఎంపిపి కల్లూరి యాదగిరి, ఎంపిటిసిలు పాశం శ్రీనివాస్ రెడ్డి, ఉంఢ్ర భాగ్యమ్మ లింగారెడ్డి,గ్రామ సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకన్న,మాజి జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య , నాయకులు సట్టు సత్తయ్య, ఐతరాజు యాదయ్య, శ్రీనివాస్, నాగరాజు, భరత్, ఆయా కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.మండలంలోని వివిధ గ్రామాలలోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలలు,పలు యునియనల ఆధ్వర్యంలో గణతంత్రదినోత్సవవేడుకలు ఘనంగా నిర్వహించారు.

## నాణ్యమైన విద్య నైతిక ప్రమాణాల ద్వారా దేశ గణతంత్రం పరిఢవిల్లుతుంది

**నార్కట్‌పల్లి, జనవరి 26 ప్రభాతవార్త**

విద్యాప్రమాణాలు మెరుగుపడటం ద్వారానే గణతంత్ర భావన మరియు సార్వభౌమాధికారంతో భారత్ ముందుకు సాగుతుందని మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి అన్నారు.శుక్రవారం గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన జాతీయ పతాకావిష్కరణ చేసి మాట్లాడారు.విద్యాప్రమాణాలు మెరుగుపరచడం ద్వారా మానవ వనరుల అభివృద్ధితో పాటు సామాజిక స్పృహ కలిగిన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని అన్నారు.ఈ సంవత్సరం విశ్వవిద్యాలయ అభివృద్ధికి



సరికొత్త ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో రిజిస్ట్రార్ అలువాల రవి, పాలకమండలి సభ్యులు అంజిరెడ్డి, ఆకుల రవి, డా॥శ్రీదేవి, డా॥ప్రేమ్ సాగర్, డా॥మద్దిలేటి, వసంత, డా॥మారం వెంకట రమణారెడ్డి, డా॥తిరుమల తదితర అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## నల్లగొండను వ్యాపార వాణిజ్య హబ్ అభివృద్ధి చేస్తాం: మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

**నల్లగొండ అర్బన్, జనవరి 26,ప్రభాతవార్త:**

నల్లగొండ పట్టణంలో అతి త్వరలోనే రూ. 20కోట్లతో విద్యార్థులు, నిరుద్యోగుల కోసం స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్నామని, పట్టణాన్ని వ్యాపార, వాణిజ్య రంగాలలో అభివృద్ధి చేస్తూ పట్టణ ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని రోడ్లు భవనాల, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం పట్టణంలోని ఎస్‌పిటి మార్కెట్‌లో ప్రముఖ వస్త్ర వ్యాపారవేత్త నళ్ళ వెంకటేశ్వర్లు నూతనంగా ఆధునిక హంగులతో నిర్మించిన సాయి కృష్ణ షాపింగ్ మాల్‌ను మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రికి పట్టణ ప్రజలు వ్యాపారస్తులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించి షాపింగ్‌మాల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పట్టణాన్ని అన్నిరంగాలలో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామన్నారు. వ్యాపార, వాణిజ్య హబ్‌గా దినదినాభివృద్ధి చేస్తామని కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో షాపింగ్‌మాల్ యజమాని నాళ్ళ వెంకటేశ్వర్లు, ఐవీఎఫ్, రాష్ట్ర అధ్యక్షులు టూరిజం శాఖ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా, నల్లగొండ మున్సిపల్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ బుర్రి



శ్రీనివాస్‌రెడ్డి, జెడ్పిటిసిలు పాశం రామ్‌రెడ్డి, వంగూరు లక్ష్మయ్య, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి, ప్రముఖ వ్యాపారస్తులు పారేపల్లి శ్రీనివాస్, ఓరుగుంటి శ్రీనివాస్, రేపాల భద్రాద్రి, కందుకూరి మహేందర్, కాసం శేఖర్, కోటగిరి దైవాదీనం, భువనగిరి ప్రభాకర్, రంగా, అర్థం శ్రీను,యమా మురళి, నాంపల్లి నరసింహ, నాంపల్లి భాగ్య, వందనపు వేణు, కర్నాటి విజయ్ కుమార్, ఎం. విజయ్, కౌన్సిలర్లు, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నార

## క్రీడాకారులకు జర్సీల పంపిణీ

**-పగడాల మత్తు**

**చింతపల్లి, ప్రభాతవార్త :** చింతపల్లి మండలం కుర్మపల్లి గ్రామంలో క్రికెట్ క్రీడాకారులకు శుక్రవారం పగడాల కనకయ్య ఫౌండేషన్ చైర్మన్ పగడాల మత్తు, కుర్మపల్లి ప్రైమేయర్ క్రికెట్ జట్టు ఆటగాళ్ళకు 60 జెర్సీలను పంపిణీ చేసి ఔదార్యాన్ని చాటుకున్నారు. అదేవిధంగా గ్రామంలోని మహబూబ్ సుభాని దర్గా షరీఫ్ ఉర్సు ఉత్సవాలలో పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం కట్ట మహేష్, విఠల్, తమ్మడగొని అనంత్‌కుమార్, బజారు మల్లికార్జున్, గ్రామ యువకులు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రమాదవశాత్తు ఆటో బోల్తా, వ్యక్తి మృతి,పలువురికి గాయాలు

**నార్కట్‌పల్లి, జనవరి 26 ప్రభాతవార్త**



రోడ్డు ప్రమాదంలో ఆటో బోల్తాపడిన ఘటనలో ఒక వ్యక్తి మృతి చెందగా పలువురు ప్రయాణీకులకు గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గోపలాయిపల్లి నుండి నార్కట్‌పల్లి వైపుకు వస్తున్న పాసింజర్ ఆటో టిఎస్05యుబి6510 నార్కట్‌పల్లిలోని లారీ ఆఫీసు వద్ద డ్రైవర్ అజాగ్రత్త కారణంగా అతివేగంగా ఉండడంతో డివైడర్‌ను ఢీకొట్టి బోల్తా పడింది.ఈ ఘటనలో మండలంలో మాండ్ర గ్రామానికి చెందిన దొండ యాదయ్య (76)కు తీవ్ర రక్తగాయాలవడంతో పాటు మరో ఇద్దరు ప్రయాణీకులకు స్వల్ప గాయాలయ్యాయి.క్షతగాత్రులను చికిత్స నిమిత్తం స్థానిక కామినేని ఆస్పత్రికి తరలించగా యాదయ్య చికిత్స పొందుతూ మృతి చెందారు.మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై నర్సిరెడ్డి తెలిపారు.

## పంతంగి అజయ్‌ని వెంటనే అరెస్టు చేయాలి

**-ఎమ్మార్పీఎస్ నాయకులు**



**చింతపల్లి, ప్రభాతవార్త :** దళిత జాతి మాదిగ బిడ్డలను మీ జాతి .. అని తీవ్ర పదజాలం తోటి అవమానకర రీతిలో ఇష్టం వచ్చినట్టు తిట్టి, భారతరత్న డా.బీఆర్.అంబేద్కర్, జాతిపిత మహాత్మగాంధీని తీవ్రంగా అవమాన పరుస్తూ ఇష్టారాజ్యంగా అసభ్య పదజాలంతోటి దూషించి సోషల్ మీడియాలో పెట్టి శునక ఆనందం పొందినటువంటి మత తీవ్రవాది యావత్తు జాతినే కించపరుస్తూ మహనీయులను ఇష్టానుసారింగా తిడుతూ కులమతాలను రెచ్చగొట్టి శాంతిభద్రతలకు భంగం కలిగించేటటువంటి వ్యాఖ్యలు చేసి సోషల్ మీడియాలో పోస్టు చేసిన చండూరు మండలం తెరేటిపల్లి గ్రామానికి చెందిన పంతంగి అజయ్ అనే వ్యక్తిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ చింతపల్లి పోలీసు స్టేషన్‌లో ఎమ్మార్పీఎస్ నాయకులు ఫిర్యాదు చేవారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ చింతపల్లి మండల అధ్యక్షుడు సందే ఏసు మాదిగ, ఎర్ర జగన్‌మాదిగ, మాస అని పెద్దయ్య మాదిగ, ఆరెకంటి యాదయ్య మాదిగ, ఊరే భాస్కర్, రామ స్వామి, పవన్, వంశీ, గణేష్, నాగరాజు, మహేష్, పాల్గొన్నారు.

## రైతులకు అందుబాటులో ఉంటూ సేవలందించాలి :ఎమ్మెల్యే వేముల వీరేశం

**చిట్యాల రూరల్, జనవరి 26, ప్రభాతవార్త:** పిఏసిఎస్ పాలకవర్గం రైతులకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ సేవలందించాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. చిట్యాల మండలంలోని వెలిమినేడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఏసిఎస్) కార్యాలయం ఆవరణలో గురువారం నిర్వహించిన చైర్మన్ పదవీ ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా పిఏసిఎస్ చైర్మన్‌గా ఎన్నికైన ఏనుగు రఘుమారెడ్డితో డిసిఓ రేపల్లే కిరణ్‌కుమార్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈసందర్భంగా రఘుమారెడ్డిని ఎమ్మెల్యే శాలువాతో సత్కరించి, అభినందనలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వెలిమినేడు పిఏసిఎస్ పరిధిలోని రైతులందరికి ధాన్యం కొనుగోలు, ఎరువుల సరఫరా వంటి మౌలిక వసతుల కల్పనలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకుంటామన్నారు. రైతులకు పాలకవర్గ సభ్యులు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు నేరుగా తీర్చాలన్నారు. రైతులందరికీ ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలను నేరుగా అందించేలా చైర్మన్‌తో పాటు కమిటి పాలకవర్గం కృషి చేయాలన్నారు. వెలిమినేడు గ్రామాన్ని నూతనంగా మండలంగా ఏర్పాటు చేసేందుకుగాను రాష్ట్ర ప్రభుత్వానికి, రెవిన్యూ మంత్రికి ప్రతిపాదనలు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా పిఏసిఎస్ నూతన చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన రైతులకు, సంఘం డైరక్టర్లకు,పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. సంఘం పరిధిలోని రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఎమ్మెల్యే సహకారంతో శక్తి వంచన లేకుండా పని చేస్తానన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దేశబోయిన మల్లమ్మ పాపయ్య, పిఏసిఎస్ వైస్ చైర్మన్ బొంతల అంజిరెడ్డి, ఏఎంసి మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, పిఏసిఎస్ మాజీ చైర్మన్లు పిశాటి భీష్మారెడ్డి, నర్రా మోహన్‌రెడ్డి, సీఈఓ రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుడిపాటి లక్ష్మినరసింహ, నాయకులు అంతటి నర్సింహ్మా, కంచర్ల వెంకట్‌రెడ్డి, కొంపెల్లి వెంకట్‌రెడ్డి, చీమల వీరేశం, అంశలసత్యనారాయణ, ఆవుల యాదయ్య, బట్టు అయిలేష్, ఎదుళ్ళ అజిత్‌రెడ్డి, గంగాపురం భాస్కర్ గౌడ్, బోయపల్లి స్వామి, మామిడి నగేష్, డైరక్టర్లు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## సాగర్ ఆయకట్టు నీటి విడుదల విషయాన్ని పరిశీలిస్తాం : మంత్రి ఉత్తమ్



నేరేడుచర్లటౌన్ జనవరి 26 ప్రభాతవార్త : నాగార్జునసాగర్ ప్రాజెక్టునుండి ఒక తడి నీటి విడుదల విషయం పరిశీలిస్తామని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం నేరేడుచర్ల మున్సిపల్ కార్యాలయంలో జాతీయజెండాను ఆవిష్కరించారు. సాగర్ నీటి విడుదల విషయమై ఆయనను అడగగా ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షాలు సమృద్ధిగా పడకపోవడంతో గతంలో ఎన్నడు లేనివిధంగా సాగర్ డ్యాంలో నీటి సామర్థ్యం చాలా తక్కువగా ఉందన్నారు. సాగర్ ప్రాజెక్ట్‌లో ఆశాజనకంగా నీరు నిల్వలేదని పరిశీలించి నిర్ణయం తీసుకుంటామన్నారు. అనంతరం ఉత్తమ మున్సిపల్ సిబ్బందిగా ఎంపికైన శ్రీకాంత్, వెంకన్న, వీరబాబులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కోదాడ డీఎస్పీ ప్రకాశ్, ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి, జిల్లా మలేరియా నివారణ అధికారి సాహితి, కోదాడ రూరల్ సిఐ రామకృష్ణరెడ్డి, కౌన్సిలర్లు కొణతం చినవెంకటరెడ్డి, రణపంగ నాగయ్య, షేక్ బాషా, షహనాజ్, అలక సరిత, తాళ్లూరిసాయి, కొదమగుండ్ల సరిత, బాణోతు లలితభరత్, నూకల సుగుణ, బచ్చలకూరి ప్రకాశ్, బైరెడ్డి జితేందర్‌రెడ్డి, వేమూరి నాగమణి, కుంకు సులోచన, మున్సిపల్ కమీషనర్ నీలిగొండ వెంకటేశ్వర్లు, మేనేజర్ అశోక్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.



## బెటాలియన్ సమస్యలను పరిష్కరిస్తా

### రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ : నల్లగొండ పట్టణ సమీపంలోని అన్నెపర్తి గ్రామం 12 బెటాలియన్‌లో జరిగిన గణతంత్ర వేడుకల్లో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు. బెటాలియన్ పోలీస్ అధికారులు గౌరవవందనం చేసి మంత్రికి స్వాగతం పలికారు. అనంతరం ఉత్తమ పనితీరు కనబరిచిన పోలీస్ అధికారులు, సిబ్బందికి ఉత్కృష్ట సేవా, కఠిన సేవ, ఉత్తమ సేవ పథకాలతో పాటు ప్రశంస పత్రాలను అందించారు.అనంతరం మాట్లాడిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అలుపులేకుండా, సెలవు లేకుండా ప్రజలకోసం పోలీసులు నిరంతరం రక్షణగా ఉంటారని,అట్లాంటి పోలీసు సిబ్బంది, వారి కుటుంబాలు బావుండాలన్నారు. నేను ఒక మంత్రిగా కాకుండా ఒక స్నేహితునిగా మీ అందరికి అందుబాటులో ఉంటూ మీకు ఏ సమస్య వచ్చినా అందుబాటులో ఉండి పరిష్కరిస్తానని తెలిపారు.బెటాలియన్ పరిధిలో ఉన్న రోడ్ల సమస్యల గురించి అధికారులు మంత్రిగారి దృష్టికి తీసుకురాగా.. తక్షణం 70 లక్షల అంచనా కలిగిన పనులను అప్పటికి అప్పుడే మంజూరీ చేస్తూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రాబోయే నెలరోజుల్లో రోడ్ల పనులను పూర్తి చేసి తానే స్వయంగా ప్రారంభిస్తానని ప్రకటించారు. మంత్రిగారి తక్షణ స్పందన పట్ల పోలీసు అధికారులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. ఎన్నో రోజులుగా అనేకమంది నాయకులకు విన్నవించినా తీరని సమస్యను 10 నిమిషాల్లో పరిష్కారించారని ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కామాండెంట్ ఎన్.వి.సత్యశ్రీనివాస్, అడిషనల్ కామాండెంట్ తిరుపతి, చంద్రశేఖర్, ఉదయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# జనసంద్రమైన జాన్‌పహాడ్ దర్గా

### దర్గాను దర్శించిన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



గంధం ఎత్తుకున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

పాలకవీడు, జనవరి 26 ప్రభాతవార్త : మండలంలోని జాన్‌పహాడ్ దర్గా వద్ద శుక్రవారం ముస్లిం సాంప్రదాయరీతిలో అత్యంత వైభవంగా ఉర్సు ఉత్సవంలో ప్రధాన ఘట్టమైన గంధం ఊరేగింపు జరిగింది. వక్ఫ్‌బోర్డు ఆధ్వర్యంలో హైద్రాబాద్ నుండి తెచ్చిన గంధంను గంధంను చందల్‌ఖానాలో ఉంచారు. గంధంను ప్రత్యేకంగా అలంకరించిన గుర్రంపై ఊరేగింపు నిర్వహించారు. గంధం ఊరేగింపులో గంధం బిందెలను రాష్ట్ర భారీ నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఎత్తుకుని బయటి వరకు మోసుకువచ్చారు. అనంతరం సంప్రదాయబద్ధంగా ముస్లింలు గంధం తీసుకుని కల్మెట్‌తండా, జాన్‌పహాడ్, చెరువు తండా గ్రామాల్లో ఊరేగింపు నిర్వహించారు. దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేలాది మంది భక్తులు గురువారం అర్ధరాత్రి నుండి దర్గా వద్దకు చేరుకుని గంధం ఊరేగింపులో పాల్గొన్నారు. వేలాదిగా భక్తులు తరలిరాగా జాన్‌పహాడ్ దర్గా ఉర్సు ఉత్సవం జనసంద్రమైంది. భక్తుల రద్దీ దృష్ట్యా ఎటువంటి ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా పోలీస్ శాఖ తగిన ఏర్పాట్లు చేసింది. గంధం ఊరేగింపు అనంతరం దర్గాను చేరుకునే సరికి భక్తుల సంఖ్య లక్షకు పైగా చేరుకుంది. ఊరేగింపుగా తీసుకువచ్చిన గంధంను అందుకునేందుకు భక్తులు ఉత్సాహన్ని చూపించారు. ఊరేగింపుగా తీసుకువచ్చిన గంధం దర్గాలోపలికి తీసుకువచ్చి హజరత్ సయ్యద్ మొహినుద్దీన్‌షా, జాన్‌పహాడ్ షహీద్ రెహమతుల్లా సమాధులపై ఎక్కించారు. గంధం ఎక్కించేటప్పుడు దర్గాలోని భక్తులను బయటకు పంపించి గంధాన్ని సమాధులపైకి ఎక్కించారు. దర్గా పరిసరాల్లో బారికేడ్లు ఏర్పాటు చేయడంతో భక్తులు తొక్కిసలాట లేకుండా దర్శనం చేసుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్‌శాఖ తగిన జాగ్రత్తలు తీసుకుంది. జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్, ఎస్పీ రాహుల్ హెగ్డేలు దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాన్‌పహాడ్ దర్గా ఉర్సు ఉత్సవానికి విచ్చేసిన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ కోటి రూపాయలతో జాన్‌పహాడ్ దర్గాను అభివృద్ధి చేస్తానన్నారు. జాన్‌పహాడ్ దర్గా అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే జరిగింది తప్ప గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో అభివృద్ధి శూన్యమని తెలిపారు. లిఫ్టుల ద్వారా మండలంలో ప్రతి ఎకరాకు నీరందించేలా కృషి చేస్తానన్నారు. నేరేడుచర్ల నుండి జాన్‌పహాడ్ రోడ్డు, మఠంపల్లి నుండి జాన్‌పహాడ్‌కు రోడ్డు వేసింది, కృష్ణా నది నుండి తాగు, సాగు నీరందించింది తన హయాంలోనేనని గుర్తు చేశారు. మిషన్ భగీరథ కోసం రూ. 40 వేల కోట్లు అప్పు చేసిన బిఆర్ఎస్ ఒక్క గ్రామానికి కూడా నీరు ఇవ్వలేదన్నారు. లిఖిత పూర్వకంగా 99 శాతం గ్రామాల్లో నీరు ఇచ్చామని చెప్పి తెలంగాణ ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. తెలంగాణలో రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 14 సీట్లు ఖాయమన్నారు. అనంతరం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. తెలంగాణ ప్రజలకు జాన్‌పహాడ్ సైదులు ఆశీస్సులు ఉండాలని, అందరు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. సిఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు వివిధ శాఖల ఆధ్వర్యంలో సమన్వయంతో చేయడం సంతోషంగా ఉందని అన్నారు. భక్తుల భద్రత దృష్ట్యా సిసి కెమెరాల సహాయంతో పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం నుండే కాక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి దర్శనం చేసుకున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా రెవిన్యూ, వైద్య,ఆరోగ్య, ఎక్సైజ్, అగ్నిమాపక, పంచాయితీరాజ్, ఆర్టీసీ తదితర శాఖలు ప్రత్యేక క్యాంపులు నిర్వహించి భక్తులకు సేవలందించారు. ముఖ్యంగా డెక్కన్ సిమెంట్స్ కర్మాగార యాజమాన్యం ట్యాంకర్ల ద్వారా నిరంతరాయంగా మంచి నీటిని సరఫరా చేసింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నారు. స్వల్ప గాయాలకు గురైన భక్తులకు వైద్య సిబ్బంది వైద్య సేవలు అందించారు. భక్తుల కోసం మిర్యాలగూడ, కోదాడ డిపోల నుండి నేరేడుచర్ల, దామరచర్ల మీదుగా జాన్‌పహాడ్ దర్గా వరకు ప్రత్యేక బస్సులను నడిపించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గోపాల్, జడ్పీటీసి బుజ్జి మోతీలాల్, సుబ్బారావు, జితేందర్‌రెడ్డి, సప్పిడి నాగిరెడ్డి, బచ్చలకూరి ప్రకాష్, వెంకట్‌రెడ్డి, శ్రీను, మధు, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఆర్డీవో జగదీష్‌రెడ్డి, సిఐలు రామలింగారెడ్డి, రవి, ఎస్ఐ లింగయ్యతో పాటు నేరేడుచర్ల, మఠంపల్లి, గరిడేపల్లి, హుజూర్‌నగర్ ఎస్‌ఐలు, పాలకవీడు తహసీల్దార్ శ్రీదేవి, ఎంపిడివో వెంకటాచారిలతో పాటు 450 మంది పోలీస్ సిబ్బంది భక్తులకు సేవలందించారు.

## కలెక్టరేట్‌లో తేనేటి విందు




హాజరైన పలువురు అధికారులు,సిబ్బంది

ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ : 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తేనేటి విందు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి మాట్లాడుతూ 200 సంవత్సరాల పోరాటం,ఎందరో మహనీయులు త్యాగం ఫలితంగా భారత దేశానికి స్వాతంత్ర్యం లభించిందని తెలిపారు. భారత దేశం రాజ్యాంగ విలువలు కాపాడుతూ పేదల జీవన ప్రమాణాలు పెంచేందుకు,జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా బాలూ మాస్టర్ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.జిల్లా అధికారులు డియంహెచ్ఓ డా.కొండల్‌రావు తన పాటలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.ఆయన పాటలు ఆహుతులను అలరించాయి. ఈకార్యక్రమంలో సీనియర్ సిటిజెన్‌లను జిల్లా కలెక్టర్ సన్మానించారు.కార్యక్రమానికి ఎస్.పి.చందన దీప్తి,మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్,అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్,అర్‌డిఓ రవి,రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చొల్లేటి ప్రభాకర్, డిసిసి అధ్యక్షులు శంకర్ నాయక్,జిల్లా అధికారులు హాజరయ్యారు.



## ఉత్తమ ఎక్సైజ్ కానిస్టేబుల్‌గా సుభాష్

మిర్యాలగూడ రూరల్, జనవరి 26 ప్రభాతవార్త : మిర్యాలగూడ ఎక్సైజ్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న మేగావత్ సుభాష్ ఉత్తమ కానిస్టేబుల్‌గా ఎంపికయ్యారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన, జిల్లా ఎస్పి చందనదీప్తి, ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డిల చేతులమీదుగా ప్రశంసపత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా కార్యాలయ ఉద్యోగ సిబ్బంది అభినందనలు తెలిపారు.



# వాడ వాడల రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

గుండాల ప్రభాతవార్త:

మండలంలోని వివిధ గ్రామాలలో పాటు మండల కేంద్రంలో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దారన జలజ కుమారి, ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఎంపీడీఓ గార్లపాటి శ్రీనివాస్, గ్రామపంచాయతీ వద్ద సర్పంచ్ చిందం వరలక్ష్మి ప్రకాష్, విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ఏఈ భారత్, ప్రెస్ క్లబ్ వద్ద ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సిరిపురం దశరథ, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈరసరపు యాదగిరి గౌడ్, పిఎసిఎస్ కార్యాలయంలో చైర్మన్ లింగాల బిక్షం, పోలీసు స్టేషన్ ఎస్ఐ యాకన్న, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ హైమావతి, పశువైద్యశాల వద్ద డాక్టర్ ప్రత్యూష, ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపాల్ సురేష్ కుమార్, కస్తూరిభా గురుకుల పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మి, పాచిల్ల గ్రామపంచాయతీలో సర్పంచ్ పందుల రేఖ, చేనేత సహకార సంఘం వద్ద చైర్మన్ దుడక ఉప్పలయ్య, చైతన్య యువకళా సమితి వద్ద ఎండి.ఇర్ఫాన్, బీసీ హాస్టల్లో వార్డెన్ కిరణ్ కుమార్లు జాతీయ జెండాలను ఎగురవేశారు. అలాగే మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలను



ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తాండ్ర అమరావతి శోభాన్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ పి.యాదలక్ష్మి, మాజీ జెడ్పిటిసిలు మందడి రామకృష్ణ రెడ్డి, గడ్డమీద పండరి, మాజీ ఎంపీపీ సంఘీ వేణుగోపాల్ యాదవ్‌తో వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పరీక్ష ప్యాడ్‌ల పంపిణీ

ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :



ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మొదటి వేతనంతో విద్యార్థులకు పరీక్షా ప్యాడ్‌లను ఎంపీపీ తండా మంగమ్మశ్రీశైలం, జడ్పీటీసీ కే.నరేందర్‌గుప్త, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డిలు శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్‌లో విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జె.నగేష్, ఎంపీటీసీ యాస కవిత, వివిధ వార్డుల అఖిలపక్ష నాయకులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

త్రిపురారం,26జనవరి,ప్రభాతవార్త:



భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజును పురస్కరించుకుని జరుపుకునే గణతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం మండల కేంద్రంతోపాటు వివిద గ్రామాలలో ఘనంగా జరుపుకున్నారు. 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా పలు ప్రభుత్వ , ప్రైవేటు, వ్యాపార, వాణిజ్య సముదాయాలలో జాతీయ జెండాను ఎగురవేశారు. మండల కేంద్రలోని ప్రధాన రహదారి పక్కన జనగణమన ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిత్య జాతీయ గీతాలాపన కార్యక్రమంలో భాగంగా భారీ జాతీయ జెండాతో విద్యార్థులు, ప్రజా ప్రతినిదులు ప్రదర్శన నిర్వహించి, మానవహారంగా ఏర్పడి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన పలువురు వక్తలు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని స్ఫూర్తిగా తీసుకుని దేశ సమగ్రత, సమైక్యతకు నిలువటెత్తు దర్పణంగా చెప్పుకునే రాజ్యాంగ పీఠికలను అందరూ చదవాలన్నారు. తహసీల్దార్ గాజుల ప్రమీల, ఎంపిడివో అలివేలు మంగమ్మ, ఎస్ వీరశేఖర్, ఎంపిపి అనుముల పాండమ్మ, జెడ్పీటిసి ధనావత్ భారతి, ఏఎంసి చైర్మన్ మర్ల చంద్రారెడ్డి పాల్గొన్నారు , ఆయా ప్రభుత్వ కార్యాలయాలలో ఆశాఖ అధికారులు పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. అదేవిదంగా ప్రభుత్వ ,ప్రైవేటు విద్యాసంస్థలలో జాతీయ జెండాను ఎగురవేశారు.

# పిడమర్తి వెంకన్న పోరాట స్ఫూరిన నేటి యువతకు ఆదర్శప్రాయం

ఆత్మకూర్,26జనవరి,ప్రభాతవార్త:

పిడమర్తి వెంకన్న పీడిత ,తాడిత ప్రజల పక్షాన పోరాడుతూ అమరత్వం చెందాడని ఆయన పోరాట స్ఫూర్తితో నేటి యువత ప్రజా ఉధ్యమాల్లోకి రావాలని సిపిఐ (ఎంఎల్) న్యూ డెమొక్రటిక్ జిల్లా కార్యదర్శి ఎం.డేవిడ్ కుమార్ పిలుపునిచ్చారు. పార్టీ ఆధ్వర్యంలో కామ్రేడ్ పిడమర్తి వెంకన్న 32వ వర్ధంతి 32వ వర్ధంతి సభను మండల పరిధిలోని ఇస్తాలనురం గ్రామంలో గురువారం రాత్రి ఇరుగు నవీన్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామలో నినాదాలతో ర్యాలీ నిర్వహించారు.అరోణోదయ కళాకారుల ఆటపాటలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో డేవిడ్ కుమార్ మాట్లాడుతూ ఇస్తాలపురం గ్రామం విప్లవ ఉధ్యమాలకు నిలయమని, అమరవీరుల త్యాగాలను గుర్తుంచుకుని ప్రజలు విప్లవ పార్టీలను కాపాడుకోవాలలన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య, ఉపాధ్యక్షులు కునుకుంట్ల సైదులు,పిడిఎస్‌యు జిల్లా సహాయ కార్యదర్శి దేశోజు మధు, అరుణోదయ రాష్ట్ర కమిటి సభ్యులు తడకమళ్ల సంజీవ, పార్టీ సబ్ డివిజన్ నాయకులు ఇరుగు సురేష్, పిడిఎస్‌యు జిల్లా నాయకులు పుల్లూరు సింహాద్రి, పిడమర్తి భరత్, మిర్యల రమేష్, బయ్య వెంకన్న, పిచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.



# మేళ్లచెరువు జిపిలో రూ.1 కోటి 99 లక్షల 12 వేల 112లు దుర్వినియోగం

మేళ్లచెరువు జనవరి 26 ప్రభాతవార్త

మండలకేంద్రమైన మేళ్లచెరువులో గ్రామపంచాయితీలో రూ.1 కోటి 99 లక్షల 12 వేల 112లు దుర్వినియోగం అయినట్లుగా జిల్లా కలెక్టర్ స్థానిక తహసిల్దార్‌కు, ఆర్డీవోకు ఉత్తర్వులు అందజేశారని శుక్రవారం అధికారులు తెలిపారు. మేళ్లచెరువు గ్రామపంచాయితీలో నిధులను దుర్వినియోగం చేశారని ఇటీవల కొంతమంది స్థాని కులు, వార్డు సభ్యులు జిల్లా కలెక్టర్‌కు లిఖితపూర్వకంగా పిర్యాదులు చేయగా కలెక్టర్ ఆదేశాల మేరకు రెండు విడతలుగా అధికారులు వచ్చి రికార్డులను పరిశీలించి సీజ్ చేసి అట్టి రికార్డులను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అట్టి స్వాధీనం జరిగిన సమగ్ర విచారణలో నిధులు దుర్వినియోగం అయ్యాయని, ఇట్టి దుర్వి నియోగమైన నిధులను 45 రోజుల్లోపులో రికవరీ చేయాలని రెవిన్యూ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించినట్లుగా అధికార వర్గాలు శుక్రవారం రాత్రి తెలిపాయి.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

నూతనకల్,26జనవరి,ప్రభాతవార్త:



మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.పలు ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలలోజాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఆయా కార్యాలయాల అధికారులు , ఎంఈవో ,పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అదేవిదంగా వివిద పార్టీల కార్యాలయాల వద్ద జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, ఎంపిపిలు, ఎంపిటిసిలు, సర్పంచులు ,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ముక్కుడు దేవులపల్లి గ్రామంలో చైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో నవిల వెంకటరమణ మురళి ఆర్థిక సహాయంతో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నోట్ బుక్స్ ,పెన్నులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఇరుగు మనిషా, పంచాయతీ కార్యదర్శి నాగుల్ మీరా, ప్రధానోపాద్యాయులు శ్రీనివాస్, షఫీ అంగన్వాడీ టీచర్లు మంగతాయమ్మ,సరస్వతి,ఆశావర్కర్లు చైతన్య యువజన సంఘం సభ్యులు , తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మురళికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఉత్తమ అవార్డు పొందిన పోలీసులకు అభినందనలు

మోతె,26జనవరి,ప్రభాతవార్త:

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక పోలీస్ స్టేషన్‌లో పని చేస్తున్న ఇద్దరు హెడ్ కానిస్టేబుల్స్ నగేష్ వర్మకు జాతీయ ఉత్తమ అతి ఉత్కృష్ట సేవాపథకం, దరావత్ భగవాన్‌కు సేవా పథకంను శుక్రవారం ఎస్పీ రాహుల్ హెగ్డే చేతులమీదుగా అందుకోవడం పట్ల స్థానిక ఎస్ఐ డేగల వెంకటేశ్వర్లుతోపాటు పోలీస్ సిబ్బంది అభినందించారు.

# మాజీ ఎమ్మెల్యే పరామర్శ

ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :



ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి మండలంలోని పలువురు కుటుంబసభ్యులను పరామర్శించారు. కొరటికల్‌కు చెందిన పెండెం చంద్రకళ, సిద్దాపురంకు చెందిన ఏనుగు నర్సింహారెడ్డి ఇటీవల మృతిచెందారు. ఈ సందర్భంగా వారి కుటుంబసభ్యులను శుక్రవారం మాజీ ఎమ్మెల్యే పరామర్శించి వారిని ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బీసు చంద్రగౌడ్, సర్పంచ్ కోల సత్తయ్యగౌడ్, నాయకులు కోరె భిక్షపతి, తండా రాములు, సోలిపురం రామిరెడ్డి, పెండెం పురుషోత్తం, తదితరులు ఉన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

చింతలపాలెం జనవరి 26 ప్రభాతవార్త



మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలలో, పాఠశాలల్లో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ ఎతాకావిష్కరణ చేసిన అనంతరం స్వీట్లు, మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జనవరి 26న గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. భారతదేశానికి స్వాతం త్ర్యం వచ్చినప్పటికీ మనదేశానికి రాజ్యాంగం లేదన్నారు. భారత రాజ్యాంగాన్ని రూపొందించడానికి అంబే ద్కర్ అధ్యక్షతన ముసాయిదా కమిటిని ఏర్పాటు చేశారని, రాజ్యాంగాన్ని రూపొందించడానికి 2 సంవత్సరాల 11నెలల 18రోజుల సమయం పట్టిందన్నారు. మనరాజా య్యంగం ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం అన్నారు. భారత రాజ్యాంగం రూపకర్తలు, దేశం కోసం త్యాగం చేసిన జాతీయ నాయకులు సేవలను గుర్తు చేసుకున్నారు. ఆయా కార్య క్రమాలలో సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, అధికారులు, ప్రజాప్రతినిధులు, పెద్దలు పాల్గొన్నారు.

# వాడవాడలా గణతంత్ర దినోత్సవ వేడుకలు

రాజాపేట ప్రభాతవార్త:

గణతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం రాజాపేట మండలాలలో వాడవాడలా ఘనంగా జరిగాయి. ఉదయం నుండే సంబరాల్లో మునిగిపోయారు. గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద, అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో వద్ద, పోలీస్ స్టేషన్ల వద్ద, అంగన్వాడీ కేంద్రాల వద్ద, పలు పార్టీ కార్యాలయాల వద్ద, సంఘ కార్యాలయాల వద్ద, స్వచ్ఛంద సంస్థల కార్యాలయాల ముందు మహనీయుల విగ్రహాల ముందు పాల కేంద్రాల వద్ద ఆసుపత్రుల ముందు ఇలా అనేక చోట్ల జాతీయ జెండాను ఎగురవేసి మహనీయుల త్యాగాలను గణతంత్ర దినోత్సవ ఆవశ్యకతను పలువురు తెలియజేశారు. దేశభక్తిని చాటుతూ విద్యార్థులు, యువకులు నినాదాలు చేస్తూ ర్యాలీలో పాల్గొన్నారు. అంతకుముందు రోజుల్లో విద్యార్థులకు క్రీడలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేసి అభినందించారు. పలుచోట్ల విద్యార్థులు దేశ నాయకుల వేషధారణలో ప్రత్యేకంగా ఆకర్షణగా కనిపించారు. జాతీయ జెండా రంగుల దుస్తులను ధరించిన కొందరి విద్యార్థులు పలువురిచే అభినందించబడ్డారు. రాజాపేటలో మహాత్మా గాంధీ విగ్రహం వద్ద ఉపసర్పంచి, రాజాపేట పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బెజగం రాజేశ్వర్, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ సుధాకర్ రెడ్డి, తహసిల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ దామోదర్, ఉన్నత పాఠశాల వద్ద ప్రధానోపాధ్యాయులు బూరుగు మహేందర్ రెడ్డి, సుభాష్ విగ్రహం వద్ద దాచేపల్లి శ్రీనివాసులు, మసీదు వద్ద తయాబలి, రజక వాడలో సట్టు




తిరుమలేశ, పాల కేంద్రం వద్ద చైర్మన్ గాండ్ల నర్సింగరావు, గ్రామ పంచాయతీ వద్ద కూతురు లింగం, రఘునాథపురం ఆర్యవైశ్య సంఘం భవనం వద్ద మహాత్మా గాంధీ విగ్రహం వద్ద అధ్యక్షులు ఉప్పల సిద్ది లింగంలు జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో బల్ల దామోదర్, దాచేపల్లి రాజు, ఊట్కూరి అశోక్ గౌడ్, నమిల మహేందర్ గౌడ్, ఉప్పల శ్రీనివాసులు, పెద్ది సంతోష్, బెజగం శ్రీనివాసులు, ఉప్పల రమేష్, నగునూరు రాజు, ఇమ్మడి శ్రీనివాసులు, బుడమ సత్యనారాయణ, బెజగం చంద్రశేఖర్, పుల్లూరు శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

## రాజాపేటలో రేగు ఫౌండేషన్ సాయం

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండల కేంద్రంలో ఇటీవల మృతి చెందిన చెరుకు భీమరాజు కుటుంబానికి రేగు ఫౌండేషన్ ద్వారా 50 కేజీల బియ్యం శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు రేగు సిద్ధులు, బెడిద కృష్ణ, గౌటే రాజు, ఎర్రగోకుల జశ్వంత్, పాండవుల బిక్షపతి, గజ్జల రాజు, సాయి, రాజు, వెంకటేష్, సుధాకర్, అరుణ్, అభయ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేగు ఫౌండేషన్ వారికి మృతుని కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు చెప్పారు

# అంబరాన్నంటిన 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ప్రధానోపాధ్యాయులు బూరుగు మహేందర్ రెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ ఆడెపు ఈశ్వరమ్మ శ్రీశైలం, ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్ మాట్లాడుతూ.. అనేకమంది దేశ భక్తులు నిర్మించిన రాజ్యాంగం ప్రకారం మనమందరం మసులుకొంటూ రాజ్యాంగ విలువలు కాపాడుతూ దేశాన్ని ఉన్నత స్థాయికి తీసుకువెళ్లాలని కోరారు. అంబేద్కర్ మహనీయుని సేవలు అనన్య సామాన్యమని కొనియాడారు. ఈ సందర్భంగా నిర్వహించినటువంటి పలు సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి. అనంతరం ముఖ్యంగా 1977–78 ఎస్ఎస్‌సి తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఈ సమావేశంలో పాల్గొని ఆనందం వ్యక్తం చేస్తూ పాఠశాల అభివృద్ధి కొరకు రూ.లక్ష ఇస్తున్నట్లు ప్రకటించారు. ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సౌజన్యంతో ఏడో తరగతి నుంచి పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్‌ను అందించడం జరిగింది. దాచకొండ శివకుమార్, చిన్నం మార్కండేయులు సౌజన్యంతో అకాడమిక్ అంశాలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు నగదు బహుమతులు



అందివ్వడం జరిగింది. అనంతరం వివిధ క్రీడలలో గెలుపొందిన వారికి బల్ల దామోదర్, ఉపేందర్ రావు సౌజన్యంతో బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంఈఓ బల్ల దామోదర్, ఎంపీటీసీ దాచేపల్లి రాజు, పాఠశాల దాతలు గౌటె లక్ష్మణ్, ఊట్కూరి అశోక్ గౌడ్, ఎర్ర గోకుల జస్వంత్, నమిల మహేందర్ గౌడ్, కేదారి గౌడ్, ఇమ్మడి వెంకటేశ్వర్లు, దుబ్బాసి సుదర్శన్, చిన్నం సత్యలక్ష్మి, మూడావత్ రవీందర్, ఆరె బాలస్వామి, ఉపాధ్యాయ బృందం, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## 14 పాఠశాలల్లో 1478 మంది ఎస్ఎస్‌సి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలంలోని 14 ఉన్నత పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న 1478 మంది విద్యార్థులకు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల ఐలయ్య పరీక్ష ప్యాడ్‌లను అందజేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ అన్ని ఉన్నత పాఠశాలల్లో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, బీర్ల ఫౌండేషన్ అభిమానులు విద్యార్థులకు అందజేశారు. వచ్చే ఎస్ఎస్‌సి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఈ సందర్భంగా కోరారు. పరీక్ష ప్యాడ్లు అందుకున్న విద్యార్థులు బీర్ల ఐలయ్యకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

నాగారం ప్రభాతవార్త:

నాగారం మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ వి.బ్రహ్మయ్య, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ జి.శోభారాణి, ఎంఈఓ కార్యాలయంలో ఎంఈవో బి.బాలునాయక్, పంచాయతీ రాజ్ కార్యాలయంలో డీఈఈ కొండయ్య, నీటిపారుదల శాఖ కార్యాలయంలో ఇరిగేషన్ డీఈఈ పిచ్చయ్య, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ వెంకటయ్య, వ్యవసాయశాఖ కార్యాలయంలో ఏవో గణేష్, విద్యుత్ సబ్ స్టేషన్‌లో సబ్ ఇంజనీర్ నసీర్‌బాబా, ప్రభుత్వ ఆస్పత్రిలో డాక్టర్ హర్షవర్ధన్, పశువైద్యశాలలో డాక్టర్ బత్తుల కుమార్, వెలుగు కార్యాలయంలో ఏపీఎం శోభారాణి, ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపాల్ కుంట రమేష్, ఆర్యవైశ్య సంగం ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు మంచినీళ్ల మహేందర్, ఆయా గ్రామపంచాయతీల్లో సర్పంచ్‌లు, కార్యదర్శులు, పాఠశాలల్లో



ప్రధానోపాధ్యాయులు, అంగన్వాడీ కేంద్రాల్లో అంగన్వాడీ టీచర్లు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కూరం మణి వెంకన్న, వైస్ ఎంపీపీ గుంటకండ్ల మణిమాల, డీటీ షాహీన్ బేగం, ఎంపీఓ ధార శ్రీనివాస్, ఆర్ఐలు లక్ష్మీనర్సింహారావు, సీనియర్ అసిస్టెంట్ ముత్తయ్య, ఏఈఓ సాయిరాజ్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యదర్శులు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రానికి దేశ నాయకుల ఫోటోలు, పలకలు పంపిణీ

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలం దూది వెంకటాపురం యువసేన యూత్ సభ్యులు 2001 బ్యాచ్ విద్యార్థులు అంగన్వాడీ స్కూల్‌కి స్వతంత్ర సమరయోధుల ఫోటోలు, స్కూల్ పిల్లలకు గాదె బిక్షపతి పలకలు, బలపాలు శుక్రవారం బహుకరించారు. ఇందులో తల్లిదండ్రులు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయం

అడ్డగూడూరు ప్రభాతవార్త:

గ్రామాల అభివృద్దే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. శుక్రవారం మండలంలోని చిన్నపడిశాల, జానకీపురం గ్రామాల్లో రూ.17లక్షల వ్యాయంతో నిర్మించే మిషన్ భగీరథతో అండర్ గ్రౌండ్ వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే సామేల్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మనాయికుంట వంతెన నుండి జానకీపురం వరకు బిటి రోడ్డు పునర్నిర్మాణ కొరకు కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచులు కొప్పుల సోమిరెడ్డి, కొప్పుల మోహన్ రెడ్డి, ఎంపీటీసీ మెర్గి బాలమ్మ, స్థానిక డైరెక్టర్ కొప్పుల నిరంజన్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పోలెబోయిన లింగయ్య, కాంగ్రెస్ నాయకులు ఇటికాల చిరంజీవి, డిసిసి కార్యదర్శి నిమ్మనగోటి జోజి, నారగోని అంజయ్య గౌడ్, మాజీ సర్పంచ్‌లు దబ్బేటి సైదులు, అల్లే యేసు రత్నం, మాజీ ఎంపీటీసీ చెన్నయ్య, అంబటి భాస్కర్, గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

అడ్డగూడూరు ప్రభాతవార్త:

75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాలయాలు, పార్టీ కార్యాలయాలతో పాటు అన్ని గ్రామపంచాయతీలో ఘనంగా నిర్వహించారు. తహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో శేషగిరిరావు, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ దర్శనాల అంజయ్య, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ నాగరాజు, వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు, ఆరోగ్య ఉప కేంద్రం వద్ద వైద్యాధికారి ప్రవీణ్ కుమార్, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.